కర్నూలు | నంద్యాల వార్త

3 మార్చి 2026 మంగళవారం పేజీలు 4

అర్జీదారులు సంతృప్తి చెందేలా.. పరిష్కరించాలి

: పిజిఆర్ఎస్ అర్జీలపై నిర్లక్ష్యం వద్దు

కర్నూలు, మార్చి 02,
ప్రభాతవార్త :

అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి వేగవంతంగా, నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయరాదని స్పష్టం చేశారు. అధికారుల లాగిన్‌లలో నమోదైన వినతులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పెండింగ్‌లో ఉంచకుండా తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఏ ఒక్క అర్జీ కూడా నిర్దేశిత సేవా ప్రమాణాల గడువు (ఎస్ఎల్ఏ) దాటకూడదని, పరిష్కరించిన అర్జీలు తిరిగి రీ-ఓపెన్ కాకుండా సమగ్రంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే "యెట్ టు వ్యూ"లో ఉండే అర్జీలను కూడా నిరంతరం పరిశీలించి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి తదితర అధికారులు పాల్గొన్నారు.

ఆలూరు రాజకీయాల్లో..
ఉద్రిక్తత..!

: బీసీలను చిన్న చూపు చూస్తున్నారన్న ఆరోపణలు
: భూమి పూజ కార్యక్రమం నేపథ్యంలో ప్రోటోకాల్ వివాదం
: కూటమి పార్టీలకు ఆహ్వానం లేదన్న ఆవేదనలు
: నియోజకవర్గాల్లో ఉద్రిక్త ఘటనలు

జిల్లాలో బీసీలకు తగిన గౌరవం ఇవ్వడం లేదని బిసి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని వారు మండిపడుతున్నారు. ముఖ్యంగా ఆలూరు నియోజకవర్గంలో బీసీలను చాలా చులకనగా చూస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రస్తుత ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ కారణంగా బీసీలకు విలువ లేకుండా పోతుందని వారు ఆరోపిస్తున్నారు. బీసీలను కించపరిచే దిశలో ఎంపీ నాగరాజుకు సైతం ప్రోటోకాల్ మర్యాదలు చేయడం లేదని బీసీ నాయకులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలు తగిన బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు.

కర్నూలు , మార్చి 2, ప్రభాతవార్త :

ఆలూరు నియోజకవర్గంలో ఇటీవల నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమం రాజకీయంగా చర్చనీయాంశమైంది. బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని, సభలో ప్రోటోకాల్ పాటించలేదని స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. బెల్లిగుండ ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలో ఎంపీ నిధులతో రూ.70 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఫంక్షన్ హాల్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ బస్తిపాటి నాగరాజు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బుజ్జమ్మ, రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ తదితరులు హాజరయ్యారు. అయితే..

• వివరాలు 2లో

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో..
పెరుగుతున్న..అవినీతి..!

జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై.. అవినీతి ఆరోపణలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ప్రతి రిజిస్ట్రేషన్‌కు ప్రభుత్వం నిర్ణయించిన చలానా రుసుముతో పాటు అదనంగా వసూలు చేస్తున్నారు. ఆ విషయంపై ప్రభుత్వం సేకరించిన ఐవీఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ లో ఫిర్యాదులు వచ్చాయి. అదనపు వసూళ్లు చెల్లించకపోతే పనులు పెండింగ్‌లో ఉంచడం లేదా వివిధ కారణాలు చూపుతూ ఆలస్యం చేయడం జరుగుతోందని బాధితులు పేర్కొంటున్నారు. ఇక ప్రైవేట్ వ్యక్తులతో పనులు చేయించడం.. నిషేధిత భూముల రిజిస్ట్రేషన్లు సర్వసాధారణమైపోయాయి.

- ఐ వి ఆర్ ఎస్ కాల్స్ ద్వారా ఫిర్యాదులు
- ప్రతి రిజిస్ట్రేషన్‌కు ప్రభుత్వ చలానాకు మించి వసూళ్లు
- నిషేధిత భూముల రిజిస్ట్రేషన్‌లపై ఆరోపణలు
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ కఠిన హెచ్చరికలు
- కల్లూరు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

• వివరాలు 2లో



కర్నూలు, మార్చి2, ప్రభాతవార్త :

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో అక్రమ వసూళ్లు పెరిగిపోతున్నాయి. అన్ని డాక్యుమెంట్లు సక్రమంగా ఉన్నప్పటికీ అదనపు రుసుము చెల్లించకపోతే రిజిస్ట్రేషన్ జరగడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇక రిజిస్ట్రేషన్ కి సంబంధించి ఏవైనా డాక్యుమెంట్లు తక్కువ ఉన్నాయంటే ఇంకా అక్రమ వసూళ్లు చెప్పనవసరం లేదు. అంతేకాక ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చిన వక్ఫ్ బోర్డు భూములు, ప్రభుత్వ భూములు తదితర స్థలాల రిజిస్ట్రేషన్‌లు కూడా కొన్ని చోట్ల జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. అలాంటి రిజిస్ట్రేషన్‌ల కోసం భారీ స్థాయిలో ముడుపులు తీసుకుంటున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇక ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రైవేటు వ్యక్తులు పనులు చేయడం ఎప్పటినుంచో ఉన్న విషయమే.. అంతేగాక డాక్యుమెంట్ రైటర్ల పేర్లతో కొందరు కార్యాలయం చుట్టూ ఉంటున్నారు. అలాంటివారు నిషేధిత భూముల రిజిస్ట్రేషన్లలో చేతివాటం చూపుతున్నారు. నిషేధిత జాబితాలోని భూములు రిజిస్ట్రేషన్ చేస్తున్న ఉద్యోగులు సస్పెండ్ అయిన ఉదాహరణలు కూడా ఉన్నాయి. ఈ వ్యవహారం ఇంతకాలం గుట్టుగా కొనసాగినప్పటికీ, ఇటీవల ప్రభుత్వం సేకరించిన ఫీడ్‌బ్యాక్‌లో ప్రజలు నేరుగా తమ సమస్యలను వెల్లడించారు. ప్రభుత్వానికి అందిన సమాచారంలో అనేక రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు వసూళ్లు జరుగుతున్నట్లు బాధితులు పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలో పట్టణాలతో పాటు కోసిగి , ఆస్పరి , నందవరం , మంత్రాలయం తదితర మండలా ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కూడా సేవలు సరిగా లేవని, అనధికారికంగా డబ్బులు తీసుకుంటున్నారని ఫిర్యాదులు ఉన్నాయి. ఇప్పటినుండి ఇలాంటి ఫిర్యాదులు వస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. శృతి గత నెల 7వ తేదీన...

ప్రజలకు సేవలు..
సులభంగా అందాలి

- నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్

కర్నూలు మున్సిపల్, మార్చి 2, ప్రభాతవార్త.ఃి

నగరపాలక సేవలు ప్రజలకు సులభంగా అందేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కమిషనర్ పి విశ్వనాథ్ అన్నారు. సోమవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలో నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీలకు సంబంధించిన 19 ఫిర్యాదులను స్వీకరించిన కమిషనర్ సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాసమస్యల పరిష్కారవేదికలో వచ్చిన కొన్ని వినతులు సుంకేసుల రోడ్డులోని వసంత రెసిడెన్సీ వద్ద ఖాళీ స్థలంలో పిచ్చిమొక్కలను తొలగించాలని స్థానికులు ముంతాజ్‌బేగం, మాధవిలతలు ఫిర్యాదు చేశారు. శ్రీనగర్ నందు డ్రైనేజీ కాల్వ నిర్మించాలని స్థానికులు రయోషా జబిన్ రాధికా తదితరులు పాల్గొని వినతులు అందజేశారు. మహావీర్ డ్రైనేజీ కాల్వ పొడిగించాలని స్థానికులు శేషిరెడ్డి, శంకరయ్యలు విన్నవించారు. కార్యక్రమంలో డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్యాధికారి డా.నాగప్రసాద్‌బాబు, కార్యదర్శి నాగరాజు, ఎంఈ మనోహర్‌రెడ్డి, మెప్మా పీడీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాజముద్రతో మీ భూమి..
మీ హక్కు.పాసు పుస్తకాలు పంపిణి

జూపాడుబంగ్లా, మార్చి 2,ప్రభాతవార్త :

మండల పరిధిలోని పోతులపాడు గ్రామంలో మీ భూమి..మీ హక్కు ప్రభుత్వ రాజముద్రతో 162 పట్టాదారు పాస్తుకాలను నియోజకవర్గం ఎమ్మేల్యే గిత్తా జయసూర్య పంపిణి చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మేల్యే మాట్లాడుతు వైసిపి అధికారంలోకి రాగానే చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకొచ్చి ప్రచార యావతో పాస్ పుస్తకాలపైనా సర్వే రాళ్ళపై కోట్టాది రూపాయలు వృదా చేసి జగన్‌రెడ్డి తన బొమ్మను వేసుకొని రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆయన విమర్శించారు. 2024 ఎన్నికల హామీలో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పట్టాదారు పాసు పుస్తకాలపై రాజముద్ర వేసి రైతుల హక్కులు పరిరక్షించామన్నారు. జగన్ ఐదేళ్ళ అసమర్థ పాలన, ప్రచార యావ పాలనలో ప్రజాధనం ధుర్వినియోగమైందన్నారు, తన బొమ్మ వేసుకునేందుకు దేనిని వదలలేదని, జగన్ అంటేనే కుంభకోణాలు, ఇష్టారాజ్యంగా రీ సర్వేలు చేయడం వల్ల రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవికాంత్, రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్. బన్నూరు సొసైటి చైర్మన్ పిక్కిలి శ్రీనువాసులు, తర్తూరు రమణారెడ్డి, తాటిపాడు కృష్ణారెడ్డి, బన్నూరు శేఖర్, పులుచాని మహేశ్వర్‌రెడ్డి, మండల నాయకులు. ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

ఆలూరు టీడీపీలో.. తారాస్థాయి విభేదాలు..!

: బీసీలను అగౌరవపరుస్తున్నారంటూ విమర్శలు
: ఎంపీ పర్యటనలో ఇన్చార్జి వర్గీయులపై అసంతృప్తి
: చిన్నహోతూరులో యువ నాయకుడు కొంకా మధుపై .. ఇన్చార్జి వర్గీయులు దాడి..!

• వివరాలు 2లో

కర్నూలు,మార్చి 2, ప్రభాతవార్త :

ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అంతర్గత విభేదాలు బహిర్గత మయ్యాయి. జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పర్యటన సందర్భంగా స్థానిక ఇన్చార్జి వైకుంఠ జ్యోతి వర్గీయుల వ్యవహారంపై టీసీ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. చిన్నహోతూరు గ్రామానికి చెందిన టీడీపీ యువ నాయకుడు కొంకా మధుపై దాడి జరగడం రాజకీయంగా సంచలనంగా మారింది. ఆలూరు నియోజక వర్గ కేంద్రంలోని శ్రీ బెల్లగుండు అంజినేయ స్వామి దేవాలయం సమీపంలో ఎంపీ నిధులతో రూ.70 లక్షల వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్‌కు భూమిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ, ఆలూరు ఇన్చార్జి వైకుంఠం జ్యోతి, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్యవి దేవేంద్రప్ప, మార్కెట్ యార్డ్ చైర్మన్ బిలేకల్ వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు. అయితే ఈ కార్యక్రమంలోనే నాయకుల మధ్య విభేదాలు స్పష్ట మయ్యాయి. ముఖ్యంగా ఇన్చార్జి వైకుంఠం జ్యోతి ఇతర నాయకులతో....

గుడ్‌షెప్పర్డ్ పాఠశాలలో ఘనంగా సైన్స్,ఎక్స్పో

ముఖ్యఅతిథిగా..మాజీ రాజ్యసభ సభ్యులు టీ.జీ. వెంకటేష్.

కర్నూలు సీటీ మార్చి 2 ప్రభాతవార్త :

కర్నూలు నగరం లోని .స్థానిక విఠల్ నగర్ లోని గుడ్ షేప్పర్డ్ పాఠశాల మైదానం లో సోమవారం సైన్స్ మరియు ఇంగ్లీష్ ఎక్స్పో కార్యక్రమం ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమానికి మాజీ రాజ్యసభ సభ్యులు టీ.జీ. వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మొదట రాజ్యసభ సభ్యులు టీ.జీ.వెంకటేష్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాజీ రాజ్యసభ సభ్యులు టి. జి. వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనూ మరియు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. అలాగే మీ ఇంట్లో మీ నాన్నగారు మద్యపానం మరియు ధూమపానం అలవాటు ఉంటే మీరు తప్పకుండ మాన్పించాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ మిన్నల్ల మాట్లాడుతూ సైన్స్ మరియు ఇంగ్లీష్ ఎక్స్పో వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత ను వెలికి తీసేందుకు ఎంతో దోహద పడుతుందని పేర్కొన్నారు. తనంతరం విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించిన 162 నమూనాలను రాజ్యసభ సభ్యులు సందర్శించారు. నమూనా లను వివరించిన విద్యార్థులను అభినందించారు. అనంతరం టీజీ వెంకటేష్ గారిని పాఠశాల కరస్పాండెంటు మిన్నల్ల శాలువా,గజమాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు, నురేంద్ర, ప్రవీణ్ పాఠశాల ప్రిన్సిపాల్ మెహరున్నిసా ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

యదేచ్ఛగా.. అక్రమంగా మట్టి తవ్వకాలు

కర్నూలు అర్భన్ మార్చి 2 ప్రభాతవార్త.ఃి

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక.. కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ ఏ సిరి ను కలిసిన వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లూరు మండలం బస్తిపాడు గ్రామంలో యదేచ్ఛగా అక్రమంగా మట్టి తవ్వకాలు, ఇష్టానుసారంగా చేస్తుంటే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యయ వైఖరిని వదులుకొని అక్రమ తవ్వకాలను నిలిపి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు అర్జీ ద్వారా తెలియపరిచారు. అలాగే కర్నూలు నగరంలోని గుత్తి పెట్రోల్ బంక్ నుండి రింగ్ రోడ్డు వరకు జాతీయ రహదారి సర్వీస్ రోడ్లను మరమ్మత్తులు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, వాహనదారులు వారు పడుతున్న ఇబ్బందులను తెలిపారు. అనంతరం ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను కలిసి ఇసుక తరలింపులో కూటమి ప్రభుత్వం నాయకులు పోలీసులు, వైసీపీ కార్యకర్తల ట్రాక్టర్ల పట్ల వివక్షత నిర్వహిస్తూ, ట్రాక్టర్లను అడ్డుకుంటున్నారని, ఇసుక తీసుకెళ్తున్న ట్రాక్టర్ల వారి పట్ల వివక్షత చూపుతున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ ను కలిసి అర్జిని అందజేశారు.ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ 28 వ వార్డు కార్పొరేటర్ నారాయణరెడ్డి, బస్తిపాడు రమణారెడ్డి, పందిపాడు శివ శంకర్ రెడ్డి, శకునాల పుల్లారెడ్డి, చెట్ల మల్లాపురం మధు మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ఉమామహేశ్వర స్వామివారి పల్లకి సేవ

బనగానపల్లె మార్చి 3 ప్రభాతవార్త :

మండలంలోని యాగంటి, శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి దేవస్థానం నందు సోమవారం సందర్భముగా స్వామిఅమ్మవార్ల పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు ఆలయ కార్యనిర్వహణాధికారి డి.పాండురంగా రెడ్డి, ఆలయ చైర్మన్ మోళీశ్వర రెడ్డి, పాతపాడు సర్పంచ్ మహేష్ రెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొనడం జరిగినది.

ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల్లో ప్రజల సానుకూలత పెంపొందించుకోవాలి

- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల, మార్చి 2, ప్రభాతవార్త.
ప్రతినిధిఃి

ప్రభుత్వం చేపట్టిన ప్రాధాన్యత పథకాల అమలులో జిల్లాలో సానుకూలత అంశాన్ని పెంపొందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ఫిర్యాదు దారులను అర్జీలు స్వీకరించిన అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్ఓ రామునాయక్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత పథకాల అమలులో జిల్లాలో ప్రజల సానుకూలత శాతాన్ని పెంచేదిశలో చురుకుగా పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యభద్రత, మౌలిక వసతుల విషయంలో ఎలాంటి రాజీపడవద్దని విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠినచర్యలు తప్పవన్నారు. ప్రతి జిల్లా అధికారి తమ శాఖ పనితీరును సమగ్రంగా పర్యవేక్షించాల్సిన బాధ్యత కలిగి వుండాలని తెలిపారు. రెవిన్యూ, మున్సిపల్, పోలీస్ కాలుష్య నియంత్రణ తదితర శాఖలకు కలిగిన రెగ్యులేటరి అధికారులను సమర్థ వంగా వినియోగించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించే సంస్థలకు కేవలం నోటీసులు ఇవ్వడం సరిపోదని అవసరమైతే సీజ్ వంటి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆళ్లగడ్డలో నిబంధనలు పాటించని ఒక ఆర్ఓఆర్ ప్లాంట్‌ను సీజ్‌చేయడంతో పరిస్థితుల్లో మార్పు వచ్చినట్లు ఉదాహరణగా పేర్కొన్నారు. ముఖ్యంగా ట్రాన్స్‌పోర్ట్ శాఖలో 41.7 శాతం నెగిటివిటి నమోదు అయిందని వాహన సేవలపై సుమారు 40శాతం ప్రతికూల అభిప్రాయం ఉందని తెలిపారు. యూరియా లభ్యతలో 38.4శాతం, హౌసింగ్ విభాగంలో 33 శాతం నెగిటివిటి ఉండడం అందోళనకరం అన్నారు. మైనార్టీ వేల్ఫేర్‌శాఖలో 32.2శాతం నెగిటివిటి ఉండగా త్రాగునీరు. వీధి దీపాల వంటి మున్సిపల్ సేవల్లో 22 శాతం నెగిటివిటి ఉండడం గమర్హ్తం అని వేసవి కాలం దృష్ట్యా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 70 శాతం పైగా సానుకూలత సాధించి శాఖలను ఆదర్శంగా తీసుకొని 30 శాతం లోపు పనితీరు ఉన్న శాఖలు ప్రత్యేక దృష్టిసారించాలని ఆదేశించారు. ప్రజా ప్రయోజనాల విషయంలో రాజీ ఉండకూడదని అవసరమైతే కఠిన చర్యలు తీసుకోవడంలో వెనుకాడవద్దని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి పల్లకి సేవ

బనగానపల్లె మార్చి 3
ప్రభాతవార్త :

మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు సోమవారం పౌర్ణమిని పురస్కరించుకొని ఉదయం అమ్మవారి మూల మూర్తికి విశేష పూజలు నిర్వహించినారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ మూర్తి కి విశేష అలంకరణ చేసి పల్లకీ సేవ మరియు సహస్ర దీపాలంకరణ సేవ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. ఇందులో అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

'ఆదర్శ'లో ఆరో తరగతికి ఆహ్వానం..

: ఏపి మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు
: మార్చి 31 వరకు దరఖాస్తులు స్వీకరణ.
: ఏప్రిల్ 12న ప్రవేశ పరీక్ష..

కోసిగి, మార్చి 2, ప్రభాతవార్త : "రాష్ట్ర ప్రభుత్వం విద్య పట్ల ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పలు విద్యా సంక్షేమ పథకాలను గ్రామీణా స్థాయిలో ఉండే పిల్లలకు కూడా అందాలనే దృఢనిశ్చయంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి మోడల్ పాఠశాలలను ఆధునీకరించి ఆంగ్ల మాధ్య మంలో చదువుకోవాలనుకునే గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు అవకాశం కల్పించే దిశగా ఏర్పాటు చేసిన ఆదర్శ పాఠశాలలు వరంగా మారాయి.. జిల్లా వ్యాప్తంగా 26 పాఠశాల లున్నాయి.. ప్రతి సంవత్సరం సుమారు 16 వందల మంది విద్యార్థులకు 6వ తరగతిలో ప్రవే శాలు కల్పిస్తున్నారు". ఏటా ఆరో తరగతిలో ఒక్కో పాఠశాలలోను 80 నుంచి 100 మంది విద్యారు లకు ప్రవేశాలు కల్పిస్తున్నారు. ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారు ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు ఏలాంటి ఫీజులు లేకుండా ఉచితంగా చదువుకోవచ్చు.. కంప్యూటర్ ల్యాబ్, సైన్సు ల్యాబ్, డిజిటల్ క్లాస్‌రూమ్సు, అత్యుత్తమ గ్రంథాలయాలు మరెన్నో సౌకర్యాలతో కూడిన ప్రత్యేక శిక్షణను పొందవచ్చు..

అర్హతలు ఇవే:- 2023-24, 2024-25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వం గుర్తింపు పొందిన పాఠశాలల్లో 5 తరగతులు చదివిన వారై ఉండాలి. ఓసీ, బీసీలకు చెందినవారు 01-09-2014 నుంచి 31-08-2016 మధ్య, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులైతే 01-09-2012 నుంచి 31-08-2016 మధ్య జన్మించిన వారై ఏదైన ప్రభుత్వం గుర్తింపు పొందిన పాఠశాలలో చదువుతు ఉండాలి..

దరఖాస్తు చేసుకునే విధానం:- విద్యార్థులు ఏపి ఆన్‌లైన్ లేదా మీసేవా కేంద్రాల్లో, నెట్ బ్యాంకింగ్ లేదా క్రెడిట్‌కార్డులను ఉపయోగించి పేమెంట్ గేట్‌వే ద్వారా పరీక్ష రుసుము చెల్లించిన తరువాత వారికి ఒక జనరల్ నెంబరు కేటాయించబడు తుంది.. ఆ జనరల్‌నెంబరు ఆధారంగా ఏదైని ఇంటర్‌నెట్ కేంద్రంలో "డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. సిఎస్‌ఈ.ఏపి.జిఓవి.ఇన్/ఎపిఎంఎస్.ఏపి.జివోవి.ఇన్" (ఆన్‌లైన్‌లో) దరఖాస్తులు చేసుకోవాలి.

పరీక్ష రుసుము:- ఓసీ, బీసీ విద్యార్థులు రూ.200లు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.125లు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.. దరఖాస్తుతో పాటు ఆధార్, కులం, ఆదాయం, రేషన్‌కార్డు, ఒక పాస్

ఫోటో, విద్యార్హత సర్టిఫికెట్, తదితర పత్రాలను ఆయా మండల కేంద్రాల్లో గల మోడల్ స్కూల్ లలో మార్చి 31వ తేది సాయంత్రం 5 గంటల లోగా అందజేయాలి..

రిజర్వేషన్ల తీరు:- ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 6 శాతం, బీసీలకు 29 శాతం ఇందులో 7 శాతం బీసీ-ఏలకు, 10 శాతం బీసీ-బి, ఒక్క శాతం బీసీ-సిలకు, 7 శాతం బీసీ-డిలకు, మిగిలిన 4 శాతం బీసీ-ఈలకు కేటాయింపులు ఉంటాయి.. ఇక దివ్యాంగులకు 3 శాతం, బాలికలకు 33.33 శాతం సీట్లను కెటాయించారు. నిర్దేశించిన విభాగా ల్లో అభ్యర్థులు లేకపోతే ఇతర గ్రూపుల నుంచి భర్తీ చేస్తారు. 50శాతం సీట్లు ఇతర కులాలకు నిర్దేశించారు.

ఏప్రిల్ 21 ఆదివారం రాత పరీక్ష:- దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఆయా మండల కేంద్రాల్లోని ఆదర్శ పాఠశాలల్లో ఏప్రిల్ 12 ఆదివారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారు. తెలుగు, ఆంగ్ల(ఇంగ్లీషు) మాధ్యమా ల్లో పరీక్ష నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. 5వ తరగతి సామర్థ్యానికి అనుగుణంగా తెలుగు, గణితం, పరిసరాల విజ్ఞానం, ఆంగ్ల నైపుణ్యంపై 25 మార్కుల చొప్పున ఐచ్ఛిక పద్ధతిలో ప్రశ్నలు ఉంటాయి.. ప్రవేశ పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా ప్రవేశాలను కల్పిస్తారు. ఓసీ, బీసీలకు కనీస అర్హత మార్కులు 35 కాగా, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కనీస మార్కులు 30 తప్పక సాధించాల్సి ఉంటుంది.. అవకాశాలను సద్వని యోగం చేసుకోవాలి: సుందర్‌పాల్, ప్రిన్సిపల్, ఏపి మోడల్ స్కూల్, కోసిగి. పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించే దిశగా ప్రభుత్వం ఆదర్శ పాఠశాలలను నెలకొల్పింది. ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశం చక్కని అవకాశంగా విద్యార్థు ల తల్లిదండ్రులు భావిస్తున్నారు. కోసిగి మోడల్ స్కూల్‌లో నూతన భవనాలు, విశాలమైన తరగతి గదులు, ఎన్నో మెరుగైన సౌకర్యాలు కల్పించడం జరిగింది.. అంతేకాక రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి సౌకర్యాలే ఉండడంతో ఈ పాఠ శాలలకు ఆదరణ పెరిగింది.. అందుకే గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలి...మిగతా వివరాలకు ఎపిఎంఎస్.ఎపి.జిఓవి.ఇన్. వెబ్‌సైట్‌లో చూడగలరు..

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో.. పెరుగుతున్న..అవినీతి..!

(మొదటి పేజీ తరువాయి) : వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సబ్ రిజిస్ట్రార్‌లతో సమీక్ష నిర్వహించారు. అదనపు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ముఖ్యంగా మధ్యవర్తుల జోక్యం లేకుండా రిజిస్ట్రేషన్ చేసుకునే విషయంపై ప్రజలకు అవగాహన కలిగించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా రిజిస్ట్రార్ తరచుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేయాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్‌లు చేయవద్దని స్పష్టం చేశారు. అదే క్రమంలో రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు కూడా అదనపు వసూళ్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరి స్తున్నారు. గత నెలలో కల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రాఘవేంద్ర అనే సీనియర్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేశారు. నిషేధిత భూమిలోని స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేశారనే ఆరోపణలతో ఆయనపై చర్యలు తీసుకున్నారు. ఇదే తరహాలో మరికొన్ని నిషేధిత భూముల రిజిస్ట్రేషన్‌లను అధికారులు పరిశీలిస్తున్నారు. లోపాలు తేలితే సంబంధిత సిబ్బందిపై మరిన్ని చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికార వర్గాలు సూచిస్తున్నాయి. అదనపు వసూళ్ల వ్యవహారంపై కఠిన చర్యలు తీసుకుని పారదర్శకతను నెలకొల్పాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. **వివరణ :** సబ్ రిజిస్ట్రార్ కార్యా లయాలలో అవినీతి జరుగుతుందనే విషయంపై ప్రభాతవార్త రిజిస్ట్రేషన్ శాఖ డి ఐ జి కిరణ్ కుమార్ ను వివరణ కోరగా... సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో డాక్యుమెంట్ రైటర్ల పేరుతో వ్యవహరించే వారి వల్లనే సమస్యలు వస్తున్నాయన్నారు. డాక్యుమెంట్ తయారీతోపాటు అక్రమ వసూళ్ల చేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. కావున ప్రజలు స్వయంగా కార్యాలయాలకు వచ్చి రిజిస్ట్రేషన్ పనులు చేసుకోవా లన్నారు. ఇక ప్రైవేటు వ్యక్తులు కార్యాలయాల్లో పని చేయడంపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిషేధ భూముల రిజిస్ట్రేషన్లకు సంబంధించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తాజాగా కల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఓ ఉద్యోగి పై సస్పెన్షన్ వేటు వేసినట్లు వివరించారు. ముఖ్యంగా సర్వే నెంబర్లలో సబ్ డివిజన్ల విషయంలో ప్రాబ్లమ్స్ ఉన్నాయన్నారు. అదేవిధంగా అవినీతిని అరికట్టేందుకు కార్యాలయాలకు వచ్చిన వారి నుండి ఫీడ్ బ్యాక్ తీసుకునే విధానాన్ని త్వరలో ప్రారంభిస్తామన్నారు. కొన్ని కార్యాలయాల్లో ఇన్చార్జీలు, మరికొన్ని కార్యాలయాల్లో జూనియర్లు, ఇంకొన్ని చిన్న కార్యాలయాల్లో సీనియర్ అధికారులు ఉండడం పై ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరలో ట్రాన్స్ఫర్లు ఉంటాయన్నారు.

అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం..

వెల్దుర్తి, మార్చి 2, ప్రభాతవార్త : శాంతియుతంగా విజయవాడలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల2న చేపట్టిన మహాధర్నాకు తరలుతున్న అంగన్‌వాడీ వర్కర్లను ప్రభుత్వం ఆదేశాల మేరకు పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం,అక్రమంగా నిర్బందించడాన్ని తాము తీ వ్రంగా ఖండిస్తున్నా మని ఏపి అంగన్‌వాడీవర్కర్ల,హెల్పర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు చాందినీ అన్నారు.స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం వెల్దుర్తి,క్రిష్ణగిరి మండలాల అంగన్‌వాడీలతో కలిసి నిరసన తెలిపారు. తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మకు వినతిపత్రం అందించారు. చాందినీ మాట్లాడుతూ తమ వాళ్లను రైళ్లలో ఎక్కడ పడితే అక్కడ నిర్బంధించి రైల్వేస్టేషన్లలలో కూర్చొబెట్టి వారికి వసతులు కల్పించకుండా తిరిగి ఊర్లకు వెళతామంటే కూడా పంపలేదని అన్నారు.న్యాయమైన డిమాండ్ల సాధనకై తాము పలుమార్లు మంత్రులు,రాష్ట్ర అధికారులను కలిసిన పట్టించుకోవడం లేదన్నారు. తమను అక్రమఅరెస్టులతో భయపెట్టలేరని తాము రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేపడతా మని హెచ్చరిం చారు. ఏఐటియుసి మండల అధ్యక్షులు మాధవస్వామి, అంగన్‌వాడీటీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

విఆర్ఏలకు పేస్కేలు జీతాలు పెంచాలి

వెల్దుర్తి, మార్చి 2, ప్రభాతవార్త : విఆర్ఏలకు పేస్కేలు జీతాలు పెంచాలని విఆర్ఏల సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు తలారి అయ్యస్వామి, ఉస్మాన్‌బాష అన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోరుతూ సోమవారం మండల తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మకు వారు విఆర్ఏల సంఘం నాయకులు మద్దయ్య,వెంకటేశ్వర్లు,సిద్ధు,బాషలతో కలిసి వినతిపత్రం అందించారు. అయ్యస్వామి మాట్లాడుతూ అర్హులకు విఆర్ఓలుగా వన్‌టైం సెటిల్మెంట్ ద్వారా ప్రమోషన్ ఇవ్వాలని, నామినీలుగా పనిచేస్తున్న వారిని విఆర్ఏలుగా నియమించాలనికోరుతూ మార్చి6న మంగళగిరి సిసిఎల్ఏ కార్యాలయం వద్ద సామూహిక రాయబారం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.గత 22 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం విఆర్ఏల ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదన్నారు.

అభివృద్ధిచెందాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

- ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

రుద్రవరం, మార్చి 2, ప్రభాతవార్త. : ప్రతిగ్రామం అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆమె పర్యటించి నూతనంగా నిర్మించి పలు సీసీ రోడ్లను ఘనంగా ప్రారంభించారు. ఈసందర భంగా మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎస్సీ కాలనీ, బేస్తకాలనీల్లో నిర్మించిన సీసీ రోడ్లను ఆమె ప్రారంభించి పాత్రికేయులతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హాయాంలో నిలిచిపోయిన పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తిచేస్తున్నామని ముఖ్యంగా మౌలికసదుపాయాల కల్పన ఎక్కడ రాజీపడబోమన్నారు. మొదటి విడతలో రూ.49 లక్షలు, రెండవ విడతలో రూ.89 లక్షలతో సీసీ రోడ్లు డ్రైనేజీ పనులు పూర్తిచేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. మార్చి చివరి నాటికి నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు ప్రతిరైతుకు సాగునీరు అందేలా ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకుంటుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు తమ కుటుంబం ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుందూనది నుంచి కెసి కెనాల్, లిఫ్ట్ ఇరిగేషన్ పనుల ప్రతిపాదనలు ఇప్పటికే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆమె తెలిపారు. మార్చి 10న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో జరిగే సమావేశంలో వీటిపై తుది నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే భూమా తెలిపారు. రుద్రవరం మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల ఆధునీకరణకు రూ.42 లక్షలు కేటాయించి పనులు పూర్తిచేసినట్లు వివరించారు. అనంతరం స్థానిక ప్రజలతో నాయకులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వ హాయంలో ప్రతిపేదవాడికి న్యాయం జరుగుతుందని అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతాయని ఆమె భరోసా ఇచ్చారు. మండల టీడీపీ నాయకులు గెల్వి రంగనాయకులు శెట్టి, పోలా గురుమూర్తి, అల్లడి చంద్రశేఖర్ యాదవ్, ఎర్రం ప్రతాపరెడ్డి, జంగా పెద్ద పుల్లారెడ్డి, బి వెంకటకృష్ణారెడ్డి, కె రాజరావు, బండారు బాలరాజు యాదవ్, మజ్జిగ చంద్రయాదవ్, ముల్లా రజాక్, నాగేశ్వర్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌యాదవ్, మండల సోషల్ మీడియా కన్వీనర్ మొలక గురప్ప, బొప్ప యువరాజు, కొండబోయిన వెంకటరమణ, జంగటి రాజుయాదవ్, ఏర్వ కృష్ణమూర్తి, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, పలువురు అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బైరెడ్డి సిద్దార్థరెడ్డి పుట్టినరోజు వేడుకలు

కొత్తపల్లె, మార్చి 2, ప్రభాతవార్త. :

మండల కేంద్రం కొత్తపల్లెలో వైసీపీ మండల కన్వీనర్ ఆధ్వర్యంలో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైసీపీ రాష్ట్ర బూత్‌వింగ్ సెక్రటరీ రవీంద్రారెడ్డి, నియోజకవర్గ బూత్ ఇంచార్జీల నాగలక్ష్మీ రెడ్డితో కలిసి కేక్ కట్‌చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ప్రజల కోసం అహర్నిశలు కృషిచేస్తున్న యువ నాయకుడు అన్నారు. భవిష్యత్తులో అభిమానుల ఆశీస్సులతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతానికి ఆయన నాయకత్వం దిశా నిర్దేశం చేస్తుందన్నారు. వైసీపీ నాయకులు స్వామిరెడ్డి, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి తాగునీరు అందించడమే లక్ష్యం

కొత్తపల్లె, మార్చి 2, ప్రభాతవార్త: ఇంటింటికి తాగునీరు అందించడమే జలజీవన్ మిషన్ లక్ష్యమని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ జుబేర్ అన్నారు. ఆయన సోమవారం మండల పరిదిలోని యర్రమఠ గ్రామ పంచాయితీలో సిద్దేశ్వరం, జానాల గూడెం, బలపాల తిప్ప గ్రామాల్లో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా జరుగుతున్న పనులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యర్రమఠ గ్రామ పంచాయితీ పరిధిలో మూడు గ్రామాలకు జలజీవన్ మిషన్ కింద రూ.15 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. మంజూరైన నిధులతో పనులు ప్రారంభించామన్నారు. ఇప్పటికి 90శాతం పనులు పూర్తి అయ్యాయని త్వరలో ఈ గ్రామాలకు ఇంటింటికి తాగునీరు అందిస్తామన్నారు. ఆయనతో పాటు కాంట్రాక్టర్ మద్దిలేటి యాదవ్, గ్రామ ప్రజలు ఉన్నారు.

వయోజన విద్యకు ఉల్లాస్‌తో ఊతం..

కర్నూలు మున్సిపల్, మార్చి 2, ప్రభాతవార్త. : వయోజన విద్యకు ఉల్లాస్‌తో ఊతం లభిస్తోందని సమాజంలో సంపూర్ణ అక్షరాస్యత సాధనమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ అన్నారు. స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలో నగరపాలకసమావేశ భవనంలో ఉల్లాస్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానం-2020లో భాగంగా ఉల్లాస్ పేరుతోనవభారత సాక్షరత కార్య క్రమాన్ని ప్రారంభించిందన్నారు. గతంలో అమలులో ఉన్న సాక్షరభారత్ కార్యక్రమాన్ని కొనసాగిస్తు ఉల్లాస్ అక్షర ఆంధ్ర పేరుతో రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లుతెలిపారు. 11 ఏళ్ళకుపైబడిన వయోజనుల్లో ముఖ్యంగా మహిళల్లో ఉన్న నిరక్షరాస్యులను గుర్తించడానికి వారికి అక్షరజ్ఞానం కల్పించడం మధ్యలో చదువు మానేసిన విద్యార్థులను తిరిగి ఓపెన్ పది, ఇంటర్ తరగతుల్లో చేర్పించడం ఈకార్యక్రమ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈప్రక్రియ సులభతరం చేయడానికి ప్రత్యేక యాప్‌ను ప్రభుత్వం రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మెప్మా పీడీ సుధాకర్, ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్‌రెడ్డి, డిసిపి వెంకటరమణ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కరెంటు వెల్పర్ మృతి

చాగలమర్రి, మార్చి 2, ప్రభాతవార్త: మండలంలోని పెద్ద బోధనం గ్రామ సమీపంలో సబ్‌స్టేషన్ వద్ద 40 జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో కరెంటు వెల్పర్ ప్రసాద్‌రెడ్డి (45) మృతిచెందారు. విద్యుత్ సిబ్బంది వివరాల మేరకు బిల్లులు కొట్టెందుకు పెద్దబోధనం గ్రామానికి బైక్‌పై వెళ్తుండగా వెనకనుండి పెద్ద బోధనం వద్ద నున్న విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో ఆటో ఢీకొట్టడంతో తలకు బలమైన గాయం అయిందని దీంతో ఆయన అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు.

బండలాగుడు పోటీలు ప్రారంభం

చాగలమర్రి, మార్చి 2, ప్రభాతవార్త: మండలంలోని పెద్ద వంగలి గ్రామంలో శ్రీహజరత్ దస్తగిరి స్వామి ఉరుసు సందర్భంగా కమిటీసభ్యుల ఆధ్వర్యంలో బండ లాగుడు పోటీలను సోమవారం ప్రారంభించారు. ఈపోటీలకు 15 జతల వృషబాలు పాల్గొన్నాయని మొదటి బహుమతికి రూ.30,016, రెండవ బహుమతి రూ.20,016లు, మూడవ బహుమతికి రూ.15,016లు, నాల్గవ బహుమతికి రూ.10,016లు, ఐదవబహుమతికి రూ.5,016లు, 6,7,8,9 బహుమతులకు రూ.4,016, రూ.3,016లు, రూ.2,016లు, రూ.1,016లు గెలుపొందిన వృషభాలకు అందజేయడం జరుగుతుంద న్నారు. పాల షరీఫ్, లాల్ బాష,ఎంసి గౌస్‌పీర్,కమాల్ బాష, లక్ష్మయ్య, హరి, రమణయ్య పాల్గొన్నారు.

శ్రీనివాసులకు ఘనంగా వీడ్కోలు..

కర్నూలు విద్య, మార్చి 2, ప్రభాతవార్త. : స్థానిక కెవిఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల క్లస్టర్ విశ్వవిద్యాలయం రసాయశాస్త్ర విభాగంలో సుదీర్ఘకాలం సేవలందిన డా.ఆర్ శ్రీనివాసులు పదవి విరమణ సభ మంగళవారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. సభకు ప్రిన్సిపాల్ డా.కె వెంకటర్‌రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సహచర అధ్యాపకులు శ్రీనివాసులుతో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. డా.కె వెంకటరెడ్డి మాట్లాడుతూ శ్రీనివాసులు బాల శివ డిగ్రీ కళాశాల, కెవిఆర్ కళాశాలల్లో రసాయన శాస్త్ర విభాగంలో సుదీర్ఘసేవలు అందించారని కొనియాడారు. బాధ్యతా యుతమైన విధి నిర్వహణ, అంకితభావం కలిగిన ఇలాంటి నిబద్ధతగల అధ్యాపకులు పదవీవిరమణ పొందడం విద్యార్థి లోకానికి తీరనిలోటని ఆయన పేర్కొన్నారు. డా.ఎంవిఎన్‌వి ప్రసాదగుప్తా శ్రీనివాసులతో కలిసి పనిచేసిన మధుర స్మృతులను గుర్తుచేసుకుంటూ వారి స్నేహపూర్వక స్వభావాన్ని ప్రశంసించారు. డా.కల్పన మాట్లాడుతూ శ్రీనివాసులు గారి క్రమశిక్షణ, నిరాడంబరత ఆదర్శనీయం అన్నారు. డా.శ్రీనివాసులు తల్లిదండ్రులను స్మరించుకుంటూ తన తోటి అధ్యాపకులు మరియు మిత్రులు ఇచ్చిన ధైర్యం వల్ల ఇప్పటి వరకు ఎటువంటి ఇబ్బందిలేకుండా తన కర్తవ్యాలను అంతకరణ శుద్ధితో పూర్తిచేశానన్నారు. అనంతరం డా.శ్రీనివాసులును కళాశాల సిబ్బంది, విద్యార్థినిలు, బంధు మిత్రులు ఘనంగా సన్మానించారు. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది వివిధ ప్రాంతాల కళాశాలల నుండి వచ్చిన అధ్యాపకులు, శిష్యులు అతిధులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మైపర్ విద్యార్థినికి రాష్ట్ర బహుమతి

కర్నూలు విద్య, మార్చి 2, ప్రభాతవార్త. : నగరంలోని ఏ క్యాంపు నందు మైపర్ ఫార్మసీ కళాశాల విద్యార్థిని జె ప్రణతి ఫార్మ డి మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినికి జన విజ్ఞాన వేదిక రాష్ట్ర వకృత్వపు పోటీల నందు మూడవ బహుమతి సాధించడం జరిగింది. రూ.10వేల బహుమానంతో పాటు జ్ఞాపికను జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ గుంటూరు నందు జరిగిన కార్యక్రమంలో అందజేశారు. మైపర్ ఫార్మసీ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ విద్యార్థినిని అభినందించడం జరిగింది. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రతి కార్యక్రమంలో పాల్గొని వారి యొక్క ప్రతిభను నిరూపించుకోవాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏ రంగాన్ని ఎంచుకున్న కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి

నంద్యాల, మార్చి 2, ప్రభాతవార్త, ప్రతినిధి: ప్రస్తుత ప్రపంచంలో విద్యార్థులు భవిష్యతు లో ఏ రంగం ఎంచుకున్నప్పటికి కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి అని ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కళారాధన ప్రధాన కార్యదర్శి డా. రవికృష్ణ పేర్కొన్నారు. కళారాధన సాంస్కృతిక సంస్థ సమాచార సాంకేతిక విభాగ కార్యదర్శి మజీద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్లోబల్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని డా. రవికృష్ణ ప్రారంభించారు. ఈసందర్భంగా శిక్షణ కేంద్రం మజీద్ మాట్లాడుతూ తనతో పాటు సమద్ విద్యార్థులకు కంప్యూటర్ బేసిక్స్, జావా, ఎంఎస్ ఆఫీస్, ఇంటర్నెట్ తదితర అంశాలలో కంప్యూటర్ శిక్షణ కోర్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. 16 కంప్యూటర్ సిస్టమ్స్‌తో యువతి యువకులకు నేరుగా ఏర్పాటు చేశామన్నారు. కళారాధన కార్యనిర్వాహన కార్యదర్శి రంగనాథ్ సెంటర్ పర్యవేక్షకుడిగా వ్యవహరిస్తారన్నారు. కళారాధన లయన్స్‌క్లబ్, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం తరుపున నేర్చుకోవడానికి వచ్చే విద్యార్థులకు ఫీజులో రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ వి రమణయ్య, కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ఆర్ఎస్ ప్రసాద్, అన్నెం శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ పీజీ కళాశాల ప్రొఫెసర్ ఇంతియాజ్ అహమ్మద్, లయన్స్‌క్లబ్ సభ్యులు వాసు, రామయ్య, కళారాధన సభ్యులు శివరామిరెడ్డి పాల్గొన్నారు.

పేద ప్రజల పొట్టకొట్టేమ వీ.బి.జి..రామ్ జి. చట్టాన్ని రద్దు చేయాలి

ఆలూరు,మార్చి 2,ప్రభాతవార్త: గ్రామీణ పేద ప్రజల పొట్టకొట్టే వీ.బి.జిరామ్ జి చట్టాన్ని వెంటనే రద్దు చేసి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం నాయకుడు బోయ మునిస్వామి డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు గత 20 ఏళ్ళుగా గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న పథకం చట్టాన్ని మోది ప్రభుత్వం ఏక పక్షంగా రద్దు చేసి వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ చట్టాన్ని తీసుకువచ్చి పేదల కడుపు కొట్టిందన్నారు. కావున కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాన్ని రద్దు చేసి పాత చట్టాన్ని అమలు చేయాలని లేని పక్షంలో ఉపాధి కూలీలతో కలిసి పెద్ద ఎత్తున ఆంధోళనలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో వెంకటేష్, రాముడు, ఉచ్చప్ప పాల్గొన్నారు.

సర్ సర్వేను వేగవంతం చేయాలి

రుద్రవరం, మార్చి 2, ప్రభాతవార్త. : మండలంలోని అన్నిగ్రామాల్లో సర్ సర్వేను వేగవంతం చేయాలని తహశీల్దార్ దోని అల్‌ఫ్రెడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్ఓలతో ఆయన సమావేశాన్ని నిర వ్హించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2002 సంవత్సరం ఓటరు లిస్టులో ఉన్న వారి వారసులను మ్యాపింగ్ ద్వారా గుర్తించాలన్నారు. అలాగే కొత్త క్లైమ్స్‌ను తెలుసుకోవడం ఓటరు నమోదును, సవరణలను, వాటి అభ్యంతరాలుంటే చేసుకోవచ్చన్నారు. అలాగే 17 సంవత్సరాలు నిండిన వారు ఓటు నమోదు కార్యక్రమం చేసుకోవచ్చన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ చంద్రశేఖరయ్య, విఆర్వోలు, సచివాలయ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

ఆలూరు రాజకీయాల్లో.. ఉద్రిక్తత..!

(మొదటి పేజీ తరువాయి) : సభలో ఒక ప్రోటోకాల్ లేని వ్యక్తితో రెచ్చగొట్టే విధంగా మాట్లాడించారని, అది బీసీ వర్గాలను కలవరపరిచిందని స్థానిక బీసీ నాయకులు అంటున్నారు. ఎంపీ సమక్షంలో జరిగిన ఈ పరిణామంపై బీసీలు మౌనంగా ఉండాల్సి వచ్చిన పరిస్థితి ఎందుకు ఏర్పడిందన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. కార్పొరేషన్ చైర్మన్ సభ మధ్యలోనే మౌనంగా వెళ్లిపోవడం కూడా చర్చనీయాంశమైంది. కూటమిలో భాగస్వామ్యమైన జనసేన మరియు భారతీయ జనతా పార్టీ ప్రతినిధులకు ఆహ్వానం ఇవ్వలేదని కొందరు నాయకులు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. దీనిపై అధికారిక స్పష్టీకరణ వెలువడలేదు. ఇదే క్రమంలో సమీప నియోజకవర్గాల్లో చోటుచేసుకున్న కొన్ని ఘటనలు కూడా చర్చకు దారి తీసాయి. చిన్న హోతూరులో కురువ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిపై దాడి జరిగినట్టు సమాచారం. పత్తికొండ నియోజకవర్గంలో మార్కెట్ సముదాయం ప్రారంభోత్సవానికి ఎంపీకి ఆహ్వానం లేకపోవడం, శిలాఫలకంలో పేరు లేకపోవడం వివాదాస్పదమైంది. కోడుమూరులో జిల్లా ఇన్చార్జీ మంత్రి సమక్షంలో ఎంపీపై దాడి యత్నం జరిగినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదే నియోజకవర్గంలో మైనర్ బాలికపై నమోదైన పాక్సో కేసులో ఎంపీ జోక్యం ఉందని ఆరోపిస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించిన ఘటన కూడా ప్రస్తావనకు వచ్చింది. నేటికి ముద్దాయిలను అరెస్టు చేయడం లేదు అమ్మాయి బంధువులకు రాజీకీ రమ్మని బెదిరింపులు కూడా లేక పోలేదు. ఎమ్మిగనూరులో మంత్రి సవితమ్మ ప్రారంభించిన శిలాఫలకంలో మంత్రి పేరు లేకపోవడం మరో వివాదానికి దారి తీసింది. ఆలూరు నియోజకవర్గం ఇన్చార్జ్ బాధ్యతలు స్వీకరించి ఆరు నెలలు గడవకముందే ఆలూరు నియోజకవర్గంలో అలజడి నెలకొంటోందని స్థానిక రాజకీయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీసీ ఓట్ల ప్రాధాన్యత కీలకమైందిగా భావిస్తున్న వేళ ఈ పరిణామాలు ఎలాంటి ప్రభావం చూపుతాయో చూడాల్సి ఉంది. సంబంధిత వర్గాలు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఆలూరు టీడీపీలో.. తారాస్థాయి విభేదాలు..!

(మొదటి పేజీ తరువాయి) : పెద్దగా మాట్లాడకపోవడం చర్చనీయాంశమైంది.తర్వాత పెద్దహోతూరు లో రూ.30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అలాగే ఆస్పరి మండలం చిన్నహోతూరులో రూ.20 లక్షల సీసీ రోడ్డును జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ, ఇంచార్జి చేతుల మీదుగా ప్రారంభించారు. **పర్యటన విజయవంతం..** ఆ తర్వాత దాడిచిన్నహోతూరుకు చెందిన యువనేత కొంకా మధు ఎంపీకి సన్నిహితుడిగా గుర్తింపు పొందారు. జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ పర్యటన విజయవంతం కోసం సుమారు 50 వాహనాలతో కార్యకర్తలను సమీకరించడం జరిగింది. భారీగా శ్రేణులు తరలివచ్చాయి. అయితే ఈ వ్యవహారం స్థానిక ఇన్చార్జి వర్గానికి అసహనానికి దారితీసినట్లు తెలుస్తోంది. కార్యక్రమం అనంతరం ఇన్చార్జి వర్గానికి చెందిన వ్యక్తులు కలిసి కొంకా మధుపై దాడి చేసినట్లు ఆరోపణలు వెలువడ్డాయి. దీంతో చిన్నహోతూరులో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అక్కడే ఉన్న పోలీసులు ఇరువర్గా లను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

కార్యకర్తల్లో ఆందోళన..: పార్టీ అభివృద్ధి కోసం కష్టపడితే దాడులు ఎదుర్కోవాలా?" అంటూ కొందరు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాయకుల మధ్య పెరుగుతున్న విభేదాలు పార్టీ శ్రేణుల్లో అసంతృప్తికి దారితీస్తున్నాయి. ఆలూరు రాజకీయాల్లో ఈ పరిణామాలు రానున్న రోజుల్లో ఎలాంటి మలుపు తిరుగుతాయో ఆసక్తిగా మారింది.

వి రాంజీ చట్టంపై ప్రజలు ఎలాంటి అపోహాలు చెందవద్దు

పాములపాడు, మార్చి 2, ప్రభాతవార్త. : వి రాంజీ చట్టంపై ప్రజలు ఎలాంటి అపోహాలు చెందవద్దని ఎంపీడివో చంద్రశేఖర్, ఏపీవో జయంతిలు అన్నారు. ఉపాధి హామి పథకం పేరు మార్పిడిపై ప్రజల్లో ఉన్న అపోహపై ఎంపీడివో, ఏపీవోలు మీడియాతో మాట్లాడారు. విబి రాంజీ చట్టంఒ భాగంగా 125 రోజులు పనిదివనాలు కల్పించడం జరుగుతుందని పనిచేసిన శ్రామికులకు 15రోజుల్లో వేతనాలు చెల్లించడం జరుగుతుందని అలాగు చెల్లించని యేడల నిరుద్యోగభృతి ఇవ్వడం జరుగుతుందన్నారు. పంచాయితీరాజ్‌శాఖ పాత్రపై గ్రామపంచాయితీ పనుల తీర్మాణంపై ప్రజలకు ఆరువారాల పాటు చట్టంపై అవగాహన కల్పించే కార్యక్రమాన్నినిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి పనుల పట్ల ఎలాంటి అపోహాలు చెందకూడదని వారు ప్రజలకు మీడియా ద్వారా తెలిపారు. ఈకార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్‌లు, టెక్నికల్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

శ్రీశైలక్షేత్రంలో లక్ష కుంకుమార్చన

శ్రీశైలంప్రాజెక్టు, మార్చి 2, ప్రభాతవార్త : పౌర్ణమి ఘడియలు సోమవారం సాయంత్రం రావడంతో శ్రీఅమ్మవారికి లక్షకుంకుమార్చన జరిపించబడింది. ఈ లక్ష కుంకుమార్చనలో భక్తులు పరోక్ష సేవగా పాల్గొనే అవకాశం కూడా కల్పించబడింది. లక్ష కుంకుమార్చనలో ముందుగా పూజసంకల్పం పఠించబడింది. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజను నిర్వహించడం జరిగింది.అనంతరం లక్షకుంకుమార్చన జరిపించబడింది. కాగా మంగళకరమైన ద్రవ్యాలలో కుంకుమకు ఎంతో ప్రాధాన్యం ఉందని,ఈ కుంకుమ ద్రవ్యముతో అమ్మవారిని అర్చించడం విశేష ఫలదాయకమని పండితులు పేర్కంటున్నారు. కాగా శ్రీశైలక్షేత్రానికి స్వయంగా విచ్చేయలేని భక్తులు వారి గోత్రనామాలతో ఆయా ఆర్జితసేవలను పరోక్షంగా జరిపించుకునేందుకువీలుగా దేవస్థానం ఈ ఆర్జితపరోక్షసేవను నిర్వహిస్తోంది.ఈ పరోక్షసేవకు భక్తులు ఆన్‌లైన్ ద్వారా రూ.1,116/-లను సేవారుసుముగా చెల్లించాల్సి ఉంటుంది. భక్తులు సేవారుసుమును డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.శ్రీశైలదేవస్థానం.ఓఆర్‌జి లేదా ఏపి టెంపుల్స్. ఓపి. గోఓవి, ఇన్ ద్వారా చెల్లింపు చేయవచ్చు.ఇతర వివరములకు దేవస్థానం సమాచార కేంద్రం పోన్ నెంబర్లు 8333901351/52/53 లను సంప్రదించవచ్చును.

వీరశైవ లింగాయత్‌లు అన్ని రంగాల్లో ఎదగాలి

- ఏపీ వీరశైవ లింగాయత్ వెల్ఫేర్, కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ తుర్జాపుర స్వప్న

హొళగుంద, మార్చి 02, ప్రభాతవార్త; వీరశైవ లింగాయత్‌లు ఐక్యమత్యంగా ఉంటూ ప్రభుత్వాలు అందిస్తున్న అవకాశాలను వాడుకుని అన్ని రంగాల్లో ఎదిగేందుకు కష్టపడాలని ఏపీ వీరశైవ లింగాయత్ వెల్ఫేర్, కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ తుర్జాపుర స్వప్న అన్నారు. సోమవారం ఆమె హొళగుందలోని విరక్తమఠంలో ఏర్పాటు చేసిన వీరశైవ లింగాయత్‌ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వీరశైవ లింగాయత్‌లు రాష్ట్రంలో దాదాపు 13 లక్షల వరకు ఉండగా, ప్రభుత్వ రికార్డుల్లో 74,640 మంది మాత్రమే ఉందని సర్వేలో, రికార్డుల్లో వీరశైవ అని నమోదు చేయించుకోకపోవడం వల్లే తక్కువ కనబడుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు వీరశైవ లింగాయత్‌లను ఓబీసీలో చేర్చేందుకు, స్థానిక లింగాయత్ శ్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ ఏర్పాటు, గ్రామంలో బసవేశ్వర విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆమెకు వినతి పత్రాలు సమర్పించారు. వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వీరశైవ లింగాయత్ కుల పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

ఆలయ శిఖరానికి ప్రత్యేక పూజలు

కొత్తపల్లె, మార్చి 2, ప్రభాతవార్త. :

మండల పరిధిలోని సప్తనదుల సంగమేశ్వర ఆలయ శిఖరానికి సోమవారం సంగమేశ్వర ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీశైల జలాశయ నీటిమట్టం 857 అడుగులకు చేరడంతో ఆలయ గోపుర పైభాగం కొంతవరకు బయటపడింది. ఆయన మరబోటు సాయంతో ఆలయం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రకృతి వ్యవసాయంతో సిరులు పంట

: రసాయనాలు నేలకే కాదు మన ఆరోగ్యమునకు శత్రువులే

నంద్యాల, మార్చి 2, ప్రభాతవార్తప్రతినిధి: వ్యవసాయమనే జూదములో రైతున్నలు అలసి పోయి చివరకు అత్యదికముగా రసాయాలు వాడముతో నేలలు విషపూరితము కావడముతో పంటలు కూడా సరిగా పండటము లేదు. దీనితో రైతున్నలు పొలాలను కౌలు ఇస్తున్నారు. అయితే కౌలు రైతులకు కూడా పంటలు సరిగా పండక పోవడముతో నష్టాల ఊబిలో చిక్కుని పోయి చేసిన అప్పులు చెల్లించలేక చివరకు అత్మహత్యలు చేసుకుంటున్న తరుణంలో డిగ్రీ చదువుకున్న యువ రైతు ఉద్యోగాల వేట మాని వేసి తనుకున్న రెండు ఎకరాల పొలాన్ని నమ్మి అందులో రసాయనిక ఎరువులు, క్రిమిసంహారిక మందులకు స్వప్తి చెప్పి ప్రకృతి వ్యవసాయపద్దతులు పాటించి కేవలము రెండు ఎకరాల్లో లక్షలాది రూపాయల పంటలు పండిస్తు అ గ్రామానికే అదర్శము అవుతున్నారు. అ రైతు ముత్యాలపాడు గ్రామానికి చెందిన బూర్గలభాష. నంద్యాల జిల్లా చాగలమర్రి మండలంలోని ముత్యాలపాడు గ్రామానికి చెందిన బూర్గల బాష ప్రకృతి వ్యవసామయంతో ఒక పెద్ద మార్పునే తెచ్చారు. రసాయానాలకు స్వప్తి పలికి ప్రకృతి వ్యవసాయానికి స్వాగ తించి అ మండలంలో పెద్ద మార్పునకు అంకురార్పణ చేశారు. కేవలము 27 ఏళ్ల వయస్సు లో ప్రకృతివ్యవసామాన్ని నమ్ముకుని రెండు ఎకరాల్లో సిరులు పండిస్తు అ గ్రామానికే కాకుండా మండలానికే వన్నె ఎత్తావాడు. ఈ సందర్భముగా బూర్గల బాష ప్రబాతవార్త ప్రతినిది తో మాట్లాడుతూ వ్యవసాయం దండగ అంటున్న తరుణంలో వ్యవసాయ బలే కష్టమని అంటున్నారు. కాని తాను తన జీవితముతో కష్టాన్ని ఇష్టంగా స్వీకరించి ప్రకృతి వ్యవసాయాన్ని సాగు చేస్తున్నానని చెప్పారు. తాను డిగ్రీ వరకు చదువుకున్న వ్యవసాయంపై మక్కువ అదికమని చెప్పారు. ప్రస్తుతము తాను మండల పరిదిలోని శెట్టివీడు యూనిట్‌లోని సూర్య విఓకు ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్‌గా సేవలందిస్తున్నానని చెప్పుకోవచ్చారు. తనకు రెండు ఎకరాలు ఉంది. అది ఎర్రమట్టి నేలన్నారు. ఇందులో బోరు వేసుకుని దాని సహాయంలో మూడు ఎద్దులు పది మేకలతో కూడిన పాడి సంపద ఇవన్నీ నా వ్యవసాయానికి బలంగా నిలిచాయన్నారు.

కానీ ఈ ప్రయాణము ఎప్పుడూ సులభముగా సాగలేదని 2015లో రసాయానాలతో వ్యవసాయంతో తన వ్యవసాయ జీవితము ప్రారంబించానన్నారు. ఖరీఫ్ , రబీ సీజనల్లో మినుములు, జొన్నలు సాగు చేశానాన్నరు. అయితే యూరియా డిఏపి , పురుగుల మందులపై అదిక ఖర్చులు నేల సారంలో క్రమంగా తగ్గుదల నీటి వినియోగము పెరగడము మార్కెట్ల్లో తక్కువ ధరలకు ఇవన్నీ కలిపి వ్యవసాయాన్ని నష్టాల బాట పట్టించాయి. కష్టపడి పండించిన పంటలైనా అశించిన అదాయం ఇవ్వక పోవడముతో వ్యవసాయం పట్ల నిరాశ మొదలైంది. అలాంటి సమయంలో 2018లో గంటూరు లో జరిగిన పద్మశ్రీ సుబాస్ పాలేకర్ ఐదు రోజుల ప్రకృతి వ్యవసాయం శిక్షణ కు వెళ్లడము జరిగిందన్నారు. అ శిక్షనే నా జీవితమును మార్చి వేసిందన్నారు. రసాయానాలు నేలకే కాదు మన ఆరోగ్యంనకు శత్రువులువుగా పరిగించాలని పాలేకర్ మాట నా మనస్సులో బలంగా నాటుకు పోయాయన్నారు. అ క్షణము ప్రకృతి వ్యవసాయాన్ని తన జీవిత మార్గంగా ఎంచుకోవాలని నిర్ణయించున్నారు. అహోబిలం విఒఎసిఆర్‌సి టి.పుల్లయ్య మార్గదర్శకత్వంలో 2018 జూన్‌లో తన రెండు ఎకరాల్లో ప్రీమాన్సున్ డ్రై సోయింగ్ విదానాన్ని ప్రారంబించాను. పన్నెండు రకాల విత్తనాలను బీజామృతం తో విత్తన శుద్ది చేసి రెండు ఎకరాల్లో వెదజల్లాను,. 35=40 రోజుల తరువాత రోటావేటర్‌తో కలియ దున్నినేలలో కలిపి నేలలోని సారాన్ని పెంచాను.అనంతరము అదే భూమిలో ఖరీఫ్‌లో మినుములు, సాగు చేశాను. విత్తనాలను భీజామృతంతో శుద్ది చేసి చివరి దుక్కిలో ఘన జీవామృతం చల్లాను. ద్రవ జీవామృతాన్ని నాల్గు దఫాలు పిచికారి చేశాను. పురుగుల నియంత్రణకు అగ్నాస్త్రం వర్ష కషాయం వాడనన్నారు. ఈ ప్రకృతి పద్దతుల పలితంగా పురుగుల సమస్య గణనీయంగా తగ్గింది.నేల జీవంతో నిండింది. పంట అరోగ్యంగా పెరిగింది. రెండు ఎకరాలకు 18 క్వింటాళ్లు దిగుబడి వచ్చి క్వింటాలు రూ 9200దరతో మొత్తం 165600 అదాయము లబించిందన్నారు. పెట్టుబడులు తీసేయంగా 133600 నికర అదాయం రావడముతో జరిగింది .నాటి నుండి ప్రకృతి వ్యవసాయంపై పూర్తి నమ్మకము పెరిగిందన్నారు. అనంతరము అంటే ప్రస్తుతము ఎగ్రేడు మోడల్ యనీటైమ్ మనీ మోడల్‌లను అమలు చేస్తున్నాను. 2025 ఖరీఫ్ ఏ గ్రేడ్ మోడల్‌ను రెండు ఎకరాల్లో చేపట్టి నిమ్మ ప్రదాన పంటగా చుట్టూ వివిద పండ్లు కూరగాయలు అంతర్ పంటలతో జీవన వైవిదాన్నిపెంచుతున్నారు. తక్కువ పెట్టుబడితోనే ఇప్పటి వరకు మంచి అదాయాన్ని పొందుతూ భూమి సారాన్ని మరింత బలపరుస్తూన్నాను . అలాగే 20 సెంట్లల్లో అమలు చేస్తున్న ఎటియంమోడల్ తనకు అదిక అదాయం రాగలిగింది. ప్రతివారము వచ్చే అదాయాన్ని కుటుంబ అవసరాలు తీర్చడమే కాకుండా రసాయక రహిత కూరగాయలను ఇంటికే అందిస్తోంది. డబ్బుకోసం మాత్రమే కాదు అరోగ్యం కోసం కూడా ప్రకృతి వ్యవసాయం అవసరము అనే బావన అయన జీవితములో లబించింది. అందుకు రసాయానికి స్వప్తిపలికి ప్రకృతి వ్యవసాయానికి నాంది పలకాలని కేంద్ర రాష్ట్రా ప్రభుత్వాలు చెబతున్నారు. కాని మన రైతులు సులభ పద్దతిపై అసక్తిని మాని ప్రకృతిపై అసక్తిపెంచుకుని బూర్గల బాష సాగు చేస్తున్న వ్యవసాయ పద్దతులు పాటిస్తే మనందరికి మేలు కలుగు తుందని అశిద్దాం..

ఆర్డిఓ ను కలిసిన కేడం సుబ్బరాయుడు

బనగానపల్లె, మార్చి 2, ప్రభాతవార్త : పట్టణంలోని స్థానిక ఆర్డీవో కార్యాలయం నందు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్డీవో వై నరేంద్ర కుమార్ రెడ్డి ని సోమవారం మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు కేడం సుబ్బరాయుడు మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కేడం విశ్వనాథ్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. కేడం సుబ్బరాయుడు మాట్లాడుతూ గతంలో నియోజకవర్గంలో ఉన్న మండలాలు డోన్ పట్టణంలో ఆర్డీవో కార్యాలయం ఉండేది ఇప్పుడు బనగానపల్లె కు ఆర్డీవో కార్యాలయం రావడం నియోజకవర్గం లో వున్నా ప్రజలకు ఎంతో ఉపయోగమని తెలిపారు. ఆర్డిఓ ఆఫీసు పనిమీద పోవాలంటే దాదాపు 60 కిలోమీటర్ల మేరకు ప్రయాణం చేయవలసి వచ్చేదని ఒకరోజు అంతా టైం కేటాయించాల్సి వచ్చేదని తెలిపారు బనగానపల్లె రెగ్యులర్ ఆర్డీవోగా వచ్చిన వై నరేంద్ర కుమార్ రెడ్డిని కలవడం చాలా సంతోషమని ఆయన తెలిపారు. బనగానపల్లె నియోజకవర్గ ప్రజలకు రెవెన్యూ సమస్యలపై న్యాయబద్ధంగా ఉంటే విచారించి కుల మతము చూడకుండా న్యాయం చేయాలని ఆర్డీవోను కోరినట్లు తెలిపారు ఆర్డిఓ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

కర్నూలు, మార్చి 2, ప్రభాతవార్త : భాష్యం పాఠశాల ఆధ్వర్యంలో “అస్పైరింగ్ 2026” పేరుతో వార్షికోత్సవ వేడుకలు కర్నూలులో ఘనంగా నిర్వహించబడ్డాయి. శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. సుధాకర్ రావు గారు, సుశీలా నేత్రాలయ ఛైర్మన్‌గా విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. ఈ వేడుకలకు త్రి.వీ బి. అనిల్ కుమార్ గారు, ప్రిన్సిపాల్ కె. రమా గారు, బీటీ ఎం. సురేఖ గారు మరియు పాఠశాల సిబ్బంది హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు అందించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ముఖ్యంగా నరసింహ గర్జన” నృత్య ప్రదర్శన అందరినీ ఉత్సాహపరిచింది. ఆ ప్రదర్శనకు మెచ్చిన డా. సుధాకర్ రావు గారు విద్యార్థులకు రూ.20,000 నగదు బహుమతిని ప్రకటించడం విశేషం. అలాగే పాఠశాల విద్యార్థినులు వెన్నెల వల్లి మరియు రమా కార్తిక 80 సార్లు క్లాసికల్ నృత్య ప్రదర్శన ఇవ్వడం ద్వారా గిన్నిస్ రికార్డు సాధనకు ప్రయత్నించడం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తల్లిదండ్రుల ఉత్సాహభరిత హాజరు మరియు సహకారం కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చింది. మొత్తానికి అస్పైరింగ్ 2026” వార్షికోత్సవం పాఠశాల చరిత్రలో ఒక చిరస్మరణీయ ఘట్టంగా నిలిచింది.

కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ ప్రారంభం

కర్నూలు అర్బన్, మార్చి 2 ప్రభాతవార్త : కల్లూరు మండలంలోని నాయకల్లు రెవిన్యూ గ్రామంలో కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం మార్చి 2 వ తేదీ నుండి 9 తేదీ వరకు కొనసాగనున్నట్లు కల్లూరు మండల తహసీల్దార్ ఆంజనేయులు తెలిపారు.ఆయన మాట్లాడుతూ నాయకల్లు గ్రామంలో నిర్వహించిన రీసర్వే కార్యక్రమం అనంతరం మొత్తం 3477.794 ఎకరాల విస్తీర్ణానికి సంబంధించిన 1188 రైతు ఖాతాలు నమోదు అయ్యాయి. ఈ ఖాతాల్లో ప్రస్తుతం 1033 ఖాతాలకు సంబంధించి పాసుపుస్తకాలు కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి అందుకుని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గత రీసర్వేలో ఫోటో, కులం, మొబైల్ నంబర్, ఆధార్ నంబర్ తదితర వివరాల్లో ఉన్న లోపాలను గుర్తించి 104 ఖాతాల్లో సవరణలు చేపట్టారు. సరిదిద్దిన అనంతరం మొత్తం 1033 ఖాతాలకు రాజముద్ర కలిగిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు సిద్ధం చేసి పంపిణీ చేస్తున్నారు. నాయకల్లు గ్రామంతో పాటు బొల్లవరం, రెమడూరు, పుసులూరు, అనుగొండ, చెట్లమల్లాపురం, కొంగనపాడు, లద్దగిరి, ఉలిందకొండ గ్రామాలకు చెందిన వ్యవసాయ భూములు ఈ గ్రామ పరిధిలో ఉండటంతో ఆయా గ్రామాల రైతులు కూడా తమ కొత్త పాసుపుస్తకాలను స్వీకరించాల్సిందిగా తహసీల్దార్ కోరారు. రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ జయశ్రీ, వీఆర్ఓలు విజయమనోహర్, శ్రీనివాసులు, మద్దిలేటి, రాజు, సురేష్, వీఎస్ రాజులు పాల్గొన్నారు. రైతులు నిర్ణీత తేదీల్లో హాజరై తమ పాసుపుస్తకాలను తీసుకోవాలని అధికారులు సూచించారు.

అండగా నిలిచిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్

కర్నూలు హాస్పిటల్, మార్చ్ 2, ప్రభాతవార్త : కర్నూలు జిల్లా లో ని నల్లమల అడవుల్లో నివసిస్తున్న చెంచు వాడ గిరిజనుల కష్టాలను తగ్గించేందుకు నేషనల్ హుమెన్స్ రికార్డ్స్ కౌన్సిల్ కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు ఈదురు పద్మాకర్ ఆధ్వర్యంలో సహాయక కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయి. ఇటీవల కొన్ని పత్రికల్లో ప్రచురితమైన “గూడెం కడుపు మడుతోంది” అనే వార్తను గమనించిన సంస్థ వెంటనే స్పందించింది. గిరిజనులు ఎదుర్కొంటున్న ఆహార కొరత, ప్రాథమిక సదుపాయాల లోపం వంటి సమస్యలపై జాతీయ స్థాయిలో చర్చించి తక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర నాయకత్వానికి సూచనలు అందించబడినాయి. ఈ నేపథ్యంలో కర్నూలు జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో చెంచు గూడెం ప్రజలకు నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆహార పదార్థాలు, చీరలు, లుంగీలు, తువాళ్లు, దుప్పట్లు, చిన్నపిల్లల బట్టలు తదితర అవసర వస్తువులను అందజేశారు. గిరిజన కుటుంబాల జీవనోపాధి మెరుగుపరచడం, మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీఓ, కర్నూలు జిల్లా వినియోగదారుల హక్కుల కమిషన్ సభ్యుడు నారాయణరెడ్డి, జిల్లా చైర్మన్ రోషన్న (సామాజిక సంక్షేమ శాఖ విరమణ పొందిన ఉపనిర్వాహకుడు), లేబర్ యూనియన్ నాయకుడు గడిగా అడివప్ప, హర్ష, గీత, గంగాధర్ శెట్టి, ఆరోగ్య కార్యకర్త శాంతమ్మ, స్థానిక ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. చెంచు గూడెం గిరిజనుల సంక్షేమానికి ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

మెడికల్ కాలేజీలో ఎడ్‌మెడ్ ఏఐ సీబీఎంఈ పైలెట్



కర్నూలు హాస్పిటల్, మార్చి 2, ప్రభాతవార్త : కర్నూలు మెడికల్ కాలేజీలోఎడ్‌మెడ్ ఏఐ ఆధారిత సీబీఎంఈ పైలెట్ ప్రాజెక్ట్‌ను అడిషనల్ డీఎంఈలు, ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ, సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ప్రారంభించారు. డాక్టర్ ఎన్‌టిఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఆధ్వర్యంలో, జాతీయ వైద్య కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా అమలులో ఉన్న సీబీఎంఈ విధానాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఈ ఏఐ వేదికను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ డిజిటల్ వేదిక ద్వారా విద్యార్థులకు నైపుణ్యాల ఆధారిత అధ్యయన మాడ్యూల్స్, పరీక్షల తయారీ పదార్థం, మూల్యాంకన సాధనాలు అందుబాటులో ఉంటాయని, బోధనలో అధ్యాపకులకు కూడా ఇది సహాయకారిగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఫిజియోథెరపి క్యాంపును పరిశీలించిన ఎంఈఓలు

పగిడ్యాల, మార్చి 2,ప్రభాతవార్త : మండల కేంద్రమైన పగిడ్యాలలోని భవితకేంద్రంలో సోమవారం నిర్వహించిన ఫిజియోథెరఫి క్యాంపును మండల విద్యాశాఖాధికారులు పి.సుభాన్, యర్రం మురళీమోహన్‌రెడ్డి సందరి ్శంచారు. ఫిజియోథెరపి క్యాంపును భవిత కేంద్రంలోని పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలనీ మండల విద్యాశాఖాధికారులు కోరారు. ఫిజియోథెరఫిస్టు కృష్ణప్రియ, భవిత నిర్వాహకులు రామకృష్ణ, పాల్గొన్నారు.

నీటి సరఫరా శాఖ కార్యాలయంలో నీటి వృధా

పత్తికొండ,మార్చి 2,ప్రభాతవార్త: నీటిని పొదుపు చేయాలి ఎక్కడ వృధా కాకూడని నిత్యం భోధించే నీటి సరఫరా శాఖ అధికారులు తమ కార్యాలయంలోనే నిత్యం నీరు వృధా అవుతున్న పట్టించుకోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. పత్తికొండ సబ్ డివిజన్ కార్యాలయంలో అధికారులు నిత్యం తిరుగుతున్న వృధాగా పోయే నీటిని పట్టించుకోవడం లేదని. డివిజన్ స్థాయిలో ఉన్న ఈ కార్యాలయానికి డీఈ, ఏఈ ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారో ఎవరికి తెలియదు. గ్రామీణ ప్రాంతంలో నీటి సమస్యలపై ప్రజా ప్రతినిధులు తెలియజేయడానికి వస్తే డీఈ క్యాంపుల పేరుతో నెలకు 2 లేదా 3 రోజులలో తప్ప ఎప్పుడు కార్యాలయానికి రాడనే విమర్శలు వినిపిస్తున్నాయి. చాల చోట్ల నీరు దొరకక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పర్యవేక్షించే కార్యాలయంలో నిత్యం నీరు వృధా అవుతున్న పట్టించుకునే నాధుడేలేడని చర్చించుకుంటున్నారు. వేసవి కాలం ప్రారంభ దశలోనే బురుజులతో పాటు అనేక గ్రామాలలో నీటి ఎద్దడి ఏర్పడిందని ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు తెలిపారు.

వీరశైవ లింగాయతీలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలి

ఆలూరు,మార్చి 2,ప్రభాతవార్త: వీరశైవ లింగాయతీ వారు ఆంధ్రప్రదేశ్‌లో చాల వెనుబడి ఉన్నారని, బీసీ డి లో ఉన్నప్పటికి సెంట్రలకి మాత్రం ఓసీ గా ఉన్నదని దీంతో ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడంలేదని వెంటనే ఓబీసీ గ్రూపులో చేర్చేలా కృషి చేయాలని ఏపి రాష్ట్ర వీరశైవ లింగాయతి కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్నకు వినతి అందజేశారు. సోమవారం ఆమె ఆలూరుకు వచ్చిన సందర్భంగా వీరశైవ లింగాయతి సంఘం వారు ఆమెను కలిసి రాష్ట్రంలో బీసి డి గా ఉందని ఓబీసిగా చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి వీరశైవ లింగాయతి వారి సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని ఆమెను కోరారు. దీంతో ఆమె స్పందిస్తు ఈ విషయం సి.ఎం.దృష్టికి తీసుకుపోయి వీరశైవ లింగాయతీలకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వారశైవ లింగాయతి సంఘం వారు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వేశ్వరయ్యస్వామి, మల్లిస్వామి, ఉమాకాంత్‌స్వామి, జనార్ధనస్వామి, భోగేశ్వరస్వామి, మల్లికార్జున గౌడ్, భీమన్న గౌడ్, బవరాజు, గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై చెత్త వేయవద్దు..
స్వచ్ఛ రథానికి ఇచ్చి సరుకులు పొందండి

తుగ్గలి,మార్చి 2,ప్రభాతవార్త: మండలంలోని గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా స్వచ్ఛ రథం వాహన సేవలను ప్రారంభించిందని ఎంపిడివో విశ్వమోహన్ తెలిపారు. సోమవారం తుగ్గలిలలో స్వచ్ఛ..రథం పర్యటించి ఇళ్ళలో వృధాగా ఉన్న ప్లాస్టిక్, గాజు సీసాలు, పాత ఇనుము, అట్టపెట్టెలు, పాత పేపర్లను ప్రజల వద్ద నుండి తీసుకొని ఆ వస్తువులను తూకం వేసివాటి విలువకు సరిపడా చిన్నపాటి కిరాణ సరుకులను అక్కడికక్కడే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పనికి రాని వస్తువులను కాలువల్లో, రోడ్లపై పారవేయకుండా ఇళ్ళలోనే వాటిని భద్రపరుచుకుంటే ప్రతి 10 రోజుల కొకసారి వచ్చే స్వచ్ఛ రథానికి ఇచ్చి నిత్యావసరాలు పొందవచ్చునని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరు సద్వినియోగం చేసుకొని గ్రామాల పరిశుభ్రతకు సహకరించాలని ఎంపిడివో కోరారు. డిప్యూటి ఎంపిడివో శ్రీహరి, పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు.

మండగిరి పంచాయతీలో అభివృద్ధి పనులకు భూమిపూజ

ఆదోనిటౌన్, మార్చి 02, ప్రభాతవార్త; మండంలోని మండగిరి పంచాయతీ పరిధిలోని శాంతి ఎస్టేట్ కాలనీలో దాదాపు రూ.50 లక్షల వ్యయంతో నిర్మించే డ్రైనేజీలు, రోడ్ల పనుల కోసం బీజేపీ నాయకురాలు, ఆదోని 35వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ చేతులమీదుగా సోమవారం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. కౌన్సిలర్ లలితమ్మ మాట్లాడుతూ ఆదోని ఎమ్మెల్యేగా డాక్టర్ పి.వి.పార్థసారథి గెలిచిన 20 నెలల కాలంలో ఒక్క మండగిరి గ్రామంలోనే దాదాపు రూ.2 కోట్లతో పనులు జరిగాయని తెలిపారు. పని పాట లేని వైఎస్సార్సీపీ నాయకులు ఆదోని తాలూకాలో అభివృద్ధి లేదు, ఎమ్మెల్యే పార్థసారథి ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని అంటూ కొంతమంది కళ్లుండి చూడలేని వైసీపీ కబోది నాయకులు కేకలు పెడుతూనే ఉంటారన్నారు. ప్రతిపక్షాలు అబద్ధాలు చెప్పడం మానుకుని ఆదోని నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యేతో కలిసి రావాలని లలితమ్మ పిలుపునిచ్చారు. మండగిరి అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆదికృష్ణమ్మకు, టీడీపీ ఆదోని ఇన్‌చార్జి మీనాక్షినాయుడుకు, జనసేన పార్టీ ఆదోని ఇన్‌చార్జి మల్లప్పకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మారుతీ, మాజీ ఎంపీపీ భర్త టీడీపీ నాయులు మురళి, బాబురావు, దేవేంద్ర, బీజేపీ నాయకులు నాగేష్ పాల్గొన్నారు.

రజకులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

హొళగుండ, మార్చి 02, ప్రభాతవార్త; తెలంగాణ రాష్ట్రంలో నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో ఈనెల 18వ తేదీన జరిగిన సంఘటనకు నిరసనగా సోమవారం రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీని మండలకేంద్రమైన హొళగుందలోని వాల్మీకి సర్కిల్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ నిజాముద్దీన్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా టీడీపీ సీనియర్ మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి, రజక సంఘం నాయకులు ఉరుకుంద, నాగరాజు, టీడీపీ కన్వీనర్ తిప్పయ్య, వైఎస్సార్సీపీ కన్వీనర్ షఫీవుల్లా, ఎసడీపీ నాయకులు హమీద్, బహుజన టైమ్స్ ఎండీ దుర్గాప్రసాద్, ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటేష్, టీడీపీ నాయకులు దుర్గయ్య, తోక వెంకటేష్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమ్మెర పసి కందు చనిపోయి నేటికి 10 రోజులు కావొస్తున్నా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనప్రపకటన రాకపోవడం అనేక అనుమానాలకు దారి తీస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఇంత అమానుషమైన దాడి జరగడం సిగ్గుచేటన్నారు. ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని ముఖ్యమంత్రి ప్రకటించారు కానీ ప్రజా సంక్షేమ ప్రభుత్వంలో రజక, దళిత సామాజిక వర్గానికి చెందిన రెండు నెలల పసికందును కాలుతో ఫుట్‌బాల్‌లా తన్ని చంపడమే కాకుండా ఆ కుటుంబాన్ని 3 గంటలపాటు చిత్రహింసలకు గురి చేస్తూ బూతులు మాట్లాడిన ఎనిమిది మంది రెండ్లపై హత్య కేసు పెట్టకుండా డీఎస్పీ, సీఐ, ఎస్ఐలు కుమ్మకై బాధితులపై రివర్స్ కేసు పెట్టడం, బాధితులు ఫిర్యాదు చేసినా తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుని, బాధితా కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘానికి మద్దతుగా టీడీపీ, వైసీపీ, ఎస్‌డీపీఐ, సీపీఐ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘం నాయకులు రవికాంత్, రంగన్న, నాగరాజు, హనుమంతు, రజకులు కరెంట్ మల్లికార్జున, క్లబ్ ఈరన్న, ఏరూరు రమేష్, పెద్ద ఈరన్న, ఎల్‌ఐసీ లక్ష్మన్న, మల్లికార్జున, హనుమేష్, నాగేంద్ర, శీను పాల్గొన్నారు.

మార్చి 31వ తేదీలోపు రుణ బకాయిలు చెల్లించాలి

- చెల్లించని వారిపై లీగల్ నోటీసులు జారీ - సొసైటీ చైర్మన్ రాజశేఖర్‌గౌడ్

దేవనకొండ, మార్చి 02, ప్రభాతవార్త; దేవనకొండ సహకార సొసైటీ పరిధిలో మొండి బకాయిల పంట రుణాలు ఉన్న రైతులు ఈనెల 31వ తేదీలోపల చెల్లించాలని, చెల్లించని పక్షంలో చట్టపరంగా లీగల్ నోటీసులు ఇస్తామని సొసైటీ చైర్మన్ రాజశేఖర్‌గౌడ్, సీఈఓ రహంతుల్లా అన్నారు. సహకార సొసైటీలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సొసైటీ పరిధిలో 134 మంది చెల్లింపుల్లో మొండి బకాయిలుగా ఉన్నారని, సుమారు రూ.9 కోట్ల మేర రికవరీ కావాల్సి ఉందన్నారు. మొండి బకాయిదారులు రుణాలను చెల్లించి సొసైటీ అభివృద్ధికి తోడ్పాటునందించినప్పుడే కొత్త రుణాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు. సహకార సొసైటీ డైరెక్టర్ బండపల్లి శ్రీరాములు, సిబ్బంది పాల్గొన్నారు.

రేపటి నుంచి ప్రారంభం కానున్న లక్ష్మీరంగనాయక, రంగల్ ధర్వేశి ఖాద్రి తిరునాళ్ల వేడుకలు

గడివేముల, మార్చి 02, ప్రభాతవార్త; గడివేముల మండలంలోని వండుట్ల గ్రామ సమీపాన గల ఎర్ర కనుమ కొండల్లో వెలిసిన శ్రీ లోత్కు రంగనాయకస్వామి ఆలయం వద్ద ఈనెల 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు లక్ష్మీరంగనాయకస్వామి, రంగల్ దర్వేష్‌ఖాద్రి తిరునాల మహోత్సవం జరుగుతున్నట్లు ఆలయ చైర్మన్ రామకృష్ణుడు, ఆలయ ఈవో యు.స్వర్ణముఖీ తెలిపారు. ఉండుట్ల గ్రామ సమీపంలోని కొండల్లో వెలిసిన లక్ష్మీ రంగనాయకస్వామి రంగల్ ధర్వేష్ ఖాద్రి స్వామివార్ల తిరునాళ్లకు నిర్వాహకులు ఈ ఆలయాన్ని ముస్తాబు చేశారు. హిందూ, ముస్లీం మత సామరస్యానికి ప్రతీకగా తిరుణాల జరుగుతుంది. కులమతాలకు అతీతంగా భక్తులు తరలివచ్చి స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. కొండపైన ఒక రాతిగుహలో స్వయంభు లక్ష్మీరంగనాయకస్వామి కొలువు దీరారు. 4న సాయంత్రం 5 గంటలకు గని గ్రామం నుంచి స్వామివారిని పల్లకిలో మంగళ వాయిద్యాలతో కోలాటం నృత్యాలతో కొండపైకి తీసుకెళ్లి, అదేరోజు రాత్రి గరుడసేవ నిర్వహిస్తారు. అలాగే రంగల్ దర్వేష్ ఖాద్రిస్వామి వారికి గని గ్రామం నుంచి గంధం తీసుకుని వెళ్తారు. 5వ తేదీన ఉదయం లక్ష్మీ సమేత రంగనాయకస్వామి వారికి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహిస్తారు. ఉదయం 7 గంటలకు ఉమ్మడి జిల్లా స్థాయి 25 సంవత్సరాల్లోపు యువకులకు కబడ్డీ పోటీలు నిర్వహిస్తారు. ఉదయం 8 గంటలకు న్యూకేటగిరి బండ పందెములు జరుగును. ఉదయం 10 గంటలకు పొట్టేళ్ల పందెలు నిర్వహిస్తారు. అదేరోజు రాత్రి 8 గంటలకు నెల్లూరు వారిచే ఆర్కెస్ట్రా కార్యక్రమం చేపడతారు. వచ్చే భక్తులకు ఉచితంగా గ్రీన్ కోసం కంపెనీ వారి సహకారంతో మరియు దాతల సహకారంతో కమిటీ వారి ఆధ్వర్యంలో 5వ తేదీ, 6వ తేదీన రెండు రోజులు టిఫిన్‌తో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అలాగే ఆర్యవైశ్యులు కూడా ఆర్యవైశ్య సత్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. 6వ తేదీన ఉదయం 7 గంటలకు బండలాగుడు పందెలు నిర్వహిస్తారు. సాయంత్రం రంగుల ధర్మేష్ ఖాద్రి ఉరుసు కిస్తీలు చేపడతారు. తిరుణాల సందర్బంగా రాష్ట్రసాయి వృషభాల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ రామకృష్ణుడు తెలిపారు. తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి ఆదేశాలతో టీడీపీ సీనియర్ నాయకులు మాజీ మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, వంగాల మురళీమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రంగస్వామి, రంగుల దర్వేష్ ఖాద్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ రామకృష్ణుడు, ఆలయ ఈవో యు.స్వర్ణముఖీ, కమిటీ సభ్యులు తెలిపారు. తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పాణ్యం సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ నాగార్జునరెడ్డి పోలీసు బందోబస్తు చేపట్టనున్నారు.

పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ..

మంత్రాలయం, మార్చి 02, ప్రభాతవార్త; మండల పరిధిలోని టి.నారాయణపురం గ్రామ రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలను వైసీపీ నాయకుడు బాబురెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పంపిణీ చేశారు. తహసీల్దార్ రమాదేవి ఆదేశాల మేరకు రీ సర్వే డీటీ సరస్వవతి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ డీటీ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న రైతుల పొలాలు రీ సర్వే పూర్తి కావడంతో ప్రభుత్వం నూతన పుస్తకాలను మంజూరు చేసిందన్నారు. గ్రామంలో 379 మంది రైతులకు చెందిన సుమారు 884 ఎకరాలు పొలాలు ఉండగా, 337 పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరైనట్లు తెలిపారు. మిగిలిన పుస్తకాలు కూడా త్వరలో ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో వన్నూరుస్వామి, సచివాలయ సిబ్బంది

నిర్లక్ష్యం చేశారని బంధువుల ఆందోళన..

ఆదోని లీగల్, మార్చి 02, ప్రభాతవార్త; స్కానింగ్ తీయడంలో నిర్లక్ష్యం కారణంగా మృతిచెందాడని బంధువులు ఆందోళనకు దిగారు. పత్తికొండ మండలం హోసూరు గ్రామానికి చెందిన రామంజి పెద్ద కుమారుడైన మహేష్ గోడ కూలిన ఘటనలో తీవ్ర గాయాలపలయ్యాడు. చికిత్స నిమిత్తం పత్తికొండ ఆసుపత్రి నుంచి ఆదోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రెఫర చేశారు. అక్కడి నుంచి ఆదోనిలోనే ఓ డయాగ్నోస్టిక్ సెంటర్‌కు స్కానింగ్ నిమిత్తం పంపారు. స్కానింగ్ చేయడంలో అలసత్వం ప్రదర్శించారని, దీంతోనే మృతి చెందారని మృతుడి బంధువులు ఆందోళనకు దిగారు. టూటౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. న్యాయం చేయాలని బంధువులు ఆందోళన చేయడంతో పరిస్థితి ఉద్రుతంగా మారింది. న్యాయం చేయిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం టీడీపీ కృషి

హొళగుండ, మార్చి 02, ప్రభాతవార్త; బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం టీడీపీ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీ బస్తిపాటి నాగరాజు, కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మలు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం వారిని టీడీపీ మండల నాయకులు, బుడగ జంగాల రామంజిని ఆస్పరిలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. వారికి శాలువాలు, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. నాయకత్వానికి అండగా ఉంటూ, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బుజ్జమ్మలకు ధన్యవాదాలు తెలిపారు.

పంట నమోదు తప్పనిసరి

కొత్తపల్లె, మార్చి 2, ప్రభాతవార్తః రైతులందరు పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని తహశీల్దార్ ఉమా రాణి తెలిపారు. ఆమె సోమవారం మండలంలోని దుద్యాల గ్రామంలో జరుగుతున్న ఈక్రాఫ్‌ను సూపర్ చెక్ చేశారు. ఆమె మాట్లాడుతూ రబీ సీజన్‌క సంబంధించి రైతులు పంట నమోదు క్షేత్రసా ్ధయికి వెళ్లి చేయాలన్నారు. రైతులు ఏ పంట వేశారో చూసి పరిశీలించాలన్నారు. వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు సమన్వయంతో పంటనమోదు చేయాలన్నారు. విఆర్వో లింగేశ్వరుడు వ్యవసాయ సిబ్బంది ఉషా, రైతులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank | ప్రాంతీయ కార్యాలయం కర్నూలు జిల్లా. ఫోన్: 08518-289277 | బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ క్రింది పేర్కొనబడిన ఖాతాదారులు, దిగువ తెలిపిన కెనరా బ్యాంకు బ్రాంచ్‌లలో బంగారు నగలు తాకట్టు పెట్టి, తీసుకున్న ఋణములు చెల్లించాల్సిందిగా బ్యాంకు వారు పలుమార్లు కోరినను, నోటీసులు పంపినను, వారు తమ బాకీలు చెల్లించలేదు. ఋణము చెల్లించవలసిన కాలము గడిచినందున సదరు బంగారు నగలను మా బ్యాంకు సంబంధిత బ్రాంచ్ ఆవరణలో తేది. 18.03.2026, బుధవారం ఉదయం 11 గం॥లకు బహిరంగ వేలము వేసి వారి పేరున ఉన్న బకాయిలు జమకట్టుకొనబడును. ఈ ఖాతాదారులలో ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి ప్రతికాముఖంగా చివరగా తెలియజేయడమైనది. వేలము వేసినా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును మరియు వేలము తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. ఈ దిగువ ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

నెం	ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	స్థూల బరువు
కర్నూలు బాలాజీనగర్ బ్రాంచ్ (13738), కర్నూలు జిల్లా. ఫోన్: 97768 42586			
1	180426787687	పుల్లయ్య గౌడ్ గుంజపల్లె, తండ్రి: జి. రామకృష్ణ గౌడ్, హెచ్.నెం. 50 753 55 A2, ఠాగూర్ నగర్, కర్నూలు, 518002	59.6 గ్రా॥
2	180370677390	రెడ్డిపోగు అలోక్ మోసెస్, హెచ్ నెం 87 203, మాధవి నగర్, కర్నూలు-518002	47.4 గ్రా॥
3	180350622141	షేక్ నబీ సాహెబ్, తండ్రి: షేక్ నూర్ బాషా, హెచ్.నెం. 4A 6 A 4, శ్రీ కృష్ణ కాలనీ, కర్నూలు-518003.	35.1 గ్రా॥
4	180433850524	సింగనమల్ల పుష్పలత, హెచ్.నెం. 45 29 B9, అశోక్ నగర్, కర్నూలు-518005	23.8 గ్రా॥
రుద్రవరం బ్రాంచ్ (13381), నంద్యాల జిల్లా, ఫోన్: 96189 39177			
5	164085162866	నందవరం బాల చౌడయ్య, తండ్రి: నడిపి చౌడన్న, హెచ్.నెం. 2 16, మెయిన్ రోడ్డు, యస్‌సీ కాలనీ, రుద్రవరం, నంద్యాల జిల్లా, ఏపీ-518594	12.3 గ్రా॥

వేలం నియమనిబంధనలు: (1) వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 10,000/- ధరావత్తు సొమ్మును సంబంధిత బ్రాంచ్‌లో చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. (2) పై నగలను వేలం తేదీనాటికి ఉన్నటువంటి బంగారం ధరను బట్టి రిజర్వు ధర నిర్ణయించబడును. వేలంలో పాల్గొన్నవారు పై వస్తువుల విలువ పరిమాణము, నాణ్యత బ్యాంకు వద్దనే సరిచూసుకొనవలెను, బయటకు వెళ్లిన తరువాత ఎటువంటి వివాదములకు బ్యాంకు బాధ్యత వహించదు. (3) హెచ్చుపాటదారుడు మొత్తం పాట సొమ్మును అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. లేనియెడల ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు. (4) పై ఖాతాదారులలో ఎవరికైనా మా బ్యాంకు నందు ఇంకనూ అప్పులు వున్నచో, వేలం ద్వారా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును. (5) బ్యాంక్ సంతృప్తి మేరకు కె.వై.సి. డాక్యుమెంట్ తప్పనిసరిగా సమర్పించవలెను. (6) జిఎస్‌టి మరియు ఇతర ట్యాక్స్‌లు పాటదారుడే భరించవలెను. (7) ఏకారణం చూపకుండానే వేలం షరతులు మార్చుటకు, వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకుకి సర్వహక్కులు కలిగియున్నవి. (8) ఇతర వివరములకు సంబంధిత బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించవలెను.

తేది: 02-03-2026, ప్రదేశం: కర్నూలు | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

నంద్యాల మతసామరస్యానికి ప్రతీక - మంత్రి ఎన్ఎండి ఫరూక్

-నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో రంజాన్ మాసం పురస్కరించుకొని ఇఫ్తార్ విందు

- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి ఫరూక్

నంద్యాల, మార్చి 2, ప్రభాతవార్త, ప్రతినిధిః

నంద్యాల పట్టణం మతసామరస్యానికి ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్రమంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. భారత వైద్యసంఘం నంద్యాలశాఖ ఆధ్వర్యంలో నంద్యాల ఐఎంఏ ముస్లిం వైద్యుల నిర్వహణలో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ఇఫ్తార్ విందు సమావేశం ఏర్పాటు చేశారు. ఐఎంఏ కార్యదర్శి డా.మహమ్మద్ రఫీ నిర్వహణలో ఉపవాస దీక్ష విరమణ తదితర మౌలానా అబ్దుల్ హాది ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు. ఉపవాసం పాటిస్తున్న వైద్యులు ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఐఎంఏ కేంద్ర కమిటీ సభ్యులు డా.రవికృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు డా.మధుసూధన్‌రెడ్డి విందులో పాల్గొన్నారు. ఇఫ్తార్ విందు సమావేశంలో రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా, టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ లౌకికతత్వానికి కట్టుబడి ఉందన్నారు. ఐఎంఏ వైద్యులు హిందూ పర్వదినాలు, క్రిస్మస్, రంజాన్ ఇఫ్తార్ సమావేశాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇది ఐక్యతకు సంఘీభావా నికి దోహదం చేస్తుందన్నారు. ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాలలో హిందూ ముస్లిం ఐక్యత కోసం తాము ఎల్లప్పుడు ముందుటామన్నారు. డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ ఐఎంఏ ఆధ్వర్యంలో నంద్యాల వైద్యులు సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ ఇఫ్తార్ సమావేశాలు అనవాయితీగా చేస్తున్నామని ఇది మత సామరస్యానికి భిన్నత్వంలో ఏకత్వం కొనసా గించడానికి దోహదం చేస్తాయన్నారు. ఈకార్యక్రమం లో ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఖలీల్ మనియాద్, టీడీపీ జిల్లా వైద్యవిభాగం అధ్యక్షులు డా.మధు సూధన్‌రెడ్డి, ఐఎంఏ సంయుక్త కార్యదర్శి డా.పనిల్‌కుమార్, డా.మధుసూధన్‌రావు, డా.బాబన్, డా.మహమ్మద్ వుశేన్, డా.జఫ్రుల్లా, అధిక సంఖ్యలో వైద్యులు ముస్లిం ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులను మెరుగైన రీతిలో పరిష్కరించండి

నంద్యాల, మార్చి 2,ప్రభాతవార్తప్రతినిధి :

ప్రజా పిర్యాదులను మెరుగైనరీతి పర్కిరిం చేలా చరన్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అదికారులను అదేశించారు. సోమవారము కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. ఈకార్యక్రమంలో జేసి కార్తిక్ డిఆర్ఓ రాంనాయక్ మున్సిపల్ కమీషన్ శేషన్న, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ ప్రజాపిర్యాదులపై అదికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రతి దరఖాస్తును సమయానుకూలంగా పరిశీలించి పెండింగు లేకుండ చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఓపన్ చేసి పరిశీలించాల్సి ఉన్నప్పటికి ప్రస్తుతం 71 అర్జిలు ఇంకా ఓపన్ చేయలేదని తెలిపారు. ఇటు వంటి పరిస్థితి పునరావృతము కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అదేశించారు. అర్జీదారులకు అందచేసిన ఎండార్స్‌మెంట్లు స్పష్టంగా పారదర్శకముగా ఉండాలని చెప్పారు. రీ ఓపన్ అయిన అర్జీలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని అవి మళ్లీ పెండింగు పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అడిట్‌కేసు లను కూడా త్వరితగతిన పరిస్కారించాల న్నారు. ప్రజా ప్రతినిదుల ద్వారా వచ్చే వినతులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వాటిని ప్రాదాన్యంతో పరిస్కారించాలని అదికారులకు అదేశాలు జారీ చేశారు.

రెవెన్యు క్లినిక్ ద్వారా 130 అర్జీలు : భూసంబందించిన సమస్యలను సమగ్రంగా పరిస్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యు క్లినిక్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తున్నామని కలెక్టరు చెప్పారు. ఈ క్లీనిక్‌ద్వారా భూసమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిస్కరించే అవకాశము ఉందన్నారు. ఇందులో కోసం 130దరఖాస్తులు అందాయని చెప్పారు. ఇలా ఇంకా 262 దరఖాస్తులు అందాయాని చెప్పారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

నంద్యాల సీటీ మార్చి 2 ప్రభాతవార్త :

నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామ సమీపంలో నంద్యాల ఆత్మకూరు రహదారిపై సోమవారం ఆర్టీసీ బస్సు ఫల్సర్ బైక్ ను ఢీకొనడంతో పల్సర్ బైక్ పై వెళ్తున్న నంద్యాల పట్టణం విశ్వ నగర్ కు చెందిన నాగరాజు(43) అక్కడి కక్కడే మృతి చెందాడని. ఆత్మకూరు వైపు వేగంగా వెళ్తున్న బస్సు బైక్ను ఢీకొట్టిందని, తాలూకా పోలీసులు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నామని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించి. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

అంగన్వాడి అక్కచెల్లెళ్లకు అండగా.. టిడిపి : జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ.

ఆదోని మార్చి 02 ప్రభాతవార్త :

అంగన్వాడి అక్క చెల్లెమ్మలకు అండగా టిడిపి పార్టీ నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ అన్నారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్ అండ్ వెల్ఫేర్ యూనియన్ సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమును కలిసి ఏఐటియుసి ఏపీ అంగన్వాడి వర్కర్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అంగన్వాడి జిల్లా కన్వీనర్ నెంబర్ జానకి రాష్ట్ర సమితి సభ్యురాలు గౌస్యలు కలిసి జిల్లా అధ్యక్షురాలకు వింత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు ఫోటో ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీ ప్రకారం అంగన్వాడి అక్కచెల్లెమ్మలకు అండగా నిలుస్తుందని అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుందని చెప్పారు. రెండుసార్లు వేతనాలు పెంచడం ప్రతినెల ఒకటో తేదీన జీతాలు చెల్లించే విధానాన్ని అమలు చేయడం ద్వారా వారికి ప్రభుత్వం భరోసా కల్పించిందని అన్నారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాలు అభివృద్ధి తాగునీరు మరుగుదొడ్లు టివిఆర్ఓ వంటి సౌకర్యాలు ఏర్పాటు 58 వేలకు పైగా సిబ్బందికి ఫైజి స్మార్ట్ ఫోన్లు పంపిణీ ద్వారా సేవలు మరింత సమర్థవంతంగా మార్చారని పేర్కొన్నారు. గ్రాటివిటీ అమలు చేసి మినీ అంగన్వాడీల ద్వారా పూర్తి స్థాయి కేంద్రాలను అప్డేట్ చేస్తామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ ఉద్యోగాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ కూటం ప్రభుత్వం అంగనవాడి కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. అభివృద్ధి ప్రయాణంలో మీ సహకారం కొనసాగాలని ఆకాంక్షిస్తున్నానని ఆమన్నారు. అంగన్వాడి వర్కర్లు వారి యొక్క ప్రధాన సమస్యలను ఆమెకు తెలియజేశారు. ముఖ్యంగా అంగన్వాడీలకు కనీస వేతనం 26,000. పెండింగ్లో ఉన్న 18 వర్కర్ల క్వాలిఫికేషన్ రిలాక్సి కేషన్ ఇచ్చి మెయిన్ సెంటర్ లుగా మార్చాలి. గ్రాటివిటీ అమలుకు గైడ్లెన్స్ రూపొందించాలని వేతనంతో కూడిన మెడికల్ ఇవ్వాలని. హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లెన్స్ రూపొందించి అమలు చేయాలి. నాలుగు యాప్ ల నుండి ఒక యాప్ తగ్గించే విధంగా చేయాలని అన్నారు. మే నెల అంతా వేసవి సెలవులు జీవో వెంటనే ఇవ్వాలని కోరారు. అంగనాడి వర్కర్ల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ గీత దేవి. ప్రభావతి శంకరమ్మ దేవలమ్మ అధ్యక్షులు టి వీరేష్ లుపాల్గొన్నారు

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

: డాక్టర్. శంకర్ శర్మ

కర్నూలు సీటీ, మార్చి 2 ప్రభాతవార్త:

కర్నూలు డాక్టర్స్ కాలనీలో ఉన్న బాష్యం స్కూల్ బ్రాంచ్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కర్నూలు లోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో నిర్వహించిన ఈవేడుకలకు డాక్టర్. శంకర్ శర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా డాక్టర్. శంకర్ శర్మ ను బాష్యం స్కూల్ హెడ్మాస్టర్ ప్రియాంక, ప్రిన్సిపాల్ రాంప్రసాద్ సన్మానించారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ బాష్యం విద్యా సంస్థల్లో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో పాల్గొనాలని డాక్టర్. శంకర్ శర్మ సూచించారు. ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో చదువులతో పాటు సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు పౌష్టికాహారంతో పాటు పండ్లు, గుడ్లు తీసుకుని ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు. ప్రతిరోజు ధ్యానం, ప్రాణాయామం చేయాలని విద్యార్థులను కోరారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయని అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాంప్రసాద్, హెడ్మాస్టర్ ప్రియాంక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి పునాదులు

- కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు

- మూగితాత దర్గాను దర్శించుకున్న ఎంపీ నాగరాజు

దేవనకొండ, మార్చి 02, ప్రభాతవార్త;

కార్యకర్తలే పార్టీకి పునాదులని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. సోమవారం మండలకేంద్రమైన దేవనకొండలో దివానే మూగితాత దర్గాను సోమవారం ఎంపీ బస్తిపాటి నాగరాజు సందర్శించి, స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మండల టీడీపీ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు అందరూ కలిసికట్టుగా ఉండి విజయ ఢంకా మోగించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి సీఎం చంద్రబాబునాయుడితోనే సాధ్యమైందన్నారు. రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందని, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్, సింగిల్ విండో చైర్మన్ రాజశేఖర్‌గౌడ్, నాయకులు ఆకుల వీరేష్, శాంతికుమార్, చిట్యాల రామాంజనేయులు పాల్గొన్నారు.

విచారణ చేపట్టి.. చట్ట పరిధిలో పరిస్కారం

నంద్యాల, మార్చి 2,ప్రభాతవార్తప్రతినిధి :

నంద్యాల జిల్లా యస్‌పి బంగ్లా యందు నిర్వహించిన గ్రీవెన్సులో వచ్చిన వినతులపై యస్‌పి మాట్లాడుతూ విచారణ జరిపి చట్టం పరిదిలో పరిస్కరిస్తామనాఇ దరఖాస్తుదారులకు చెప్పారు. సోమవారము బొమ్మల సత్రము వద్ద గల జిల్లా యస్‌పి కార్యాలయంలో యస్‌పి సునీల్ షెరాన్ అద్యక్షతన ప్రజా పిర్యాదులను స్వీకరించారుఇందులో 72 దరకాస్తులు అందాయని యస్‌స్ పి చెప్పారు. ఈసందర్భముగా యస్‌పి మాట్లాడుతూ జిల్లా నలుమూల నుండి పిర్యాదులు అందాయని చెప్పారు. వచ్చిన ప్రతి అర్జిని విచారణ జరిపి పరిస్కరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. చట్టపరిదిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిస్కారం చూపాలని నిర్ణీత గడువు లోపల పిర్యాదులను పరిస్కరించాలని పిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారాదని సంబందిత అదికారులను అదేశించారు.

పిర్యాదులో కొన్ని : 3.52సెంట్ల వ్యవసాయ భూమిని నాకు అమ్ముతానని అవుల రమేష్ నాయుడు రూ 15లక్ష మరియు హనుమంతు 26లక్షలు అనువ్యక్తులు డబ్బులు తీసుకుని సదరు పొలాన్ని నాకు రిజిస్టేషన్ చేయకుండా మరొక వ్యక్తికి రిజిస్టేషన్‌చేసి నాకు అన్యాయం చేశారు కావున వారిపై చట్టరీత్య చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని పాణ్యం మండలానికి చెందినవెంకటసుబ్బయ్య పిర్యాదు చేశారని చెప్పారు. నా పిల్లలకు స్కూల్ లో యోగా టీచర్‌గా ఉద్యోగం ఇప్పిస్తానని శివ శేఖరు వ్యక్తి నన్ను నమ్మించి నా వద్ద నుండి రూ 530000డబ్బులు తీసుకుని ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగితే నాపై దౌర్జన్యం చేసి బెదిరిస్తున్నాడు నాకు న్యాయం చేయాలని ముష్టపల్లె గ్రామానికిచెందిన అదినారాయణ అర్జి పెట్టారని యస్‌పి చెప్పారు. నేను వెల్డింగ్ షాపు నడుపుకుంటు జీవనము చేయుచున్నాను నా షాపు ముందర షేక్ మొహమ్మద్ రఫీ మట్టి తోలి రాస్తా మూసి వేసి ఇబ్బందులకు గేరి చేస్తున్నాడని కావున నాకు న్యాయం చేయాలన నంద్యాల సలీమ్‌నగరుకు చెందిన షేక్ షేర్‌అలీ పిర్యాదు చేశాడని చెప్పారు.

పాల డైరీల పై జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారుల మెరుపు దాడులు

ఆదోని క్రైమ్ మార్చి 2 ప్రభాతవార్త:

ఆదోని లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా కల్తీ ఆహార పదార్థాల పై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఆదోని పట్టణంలోని పలు పాల డైరీలపై జిల్లా ఆహార భద్రత అధికారి డి ఎఫ్ ఎస్ ఓ రాజగోపాల్ రావు నేతృత్వంలో మెరుపు దాడులు నిర్వహించారు. గత నెల రాజమండ్రిలో కల్తీ పాలు తాగి ఐదుగురు మృతి చెందిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమై రాష్ట్రవ్యాప్త తనిఖీలకు ఆదేశించింది. తనిఖీలు చేసిన ప్రాంతాలు పాత పోస్ట్ ఆఫీస్ సమీపంలోని నాగరాజ్ మిల్క్ పార్లర్. గణేష్ సర్కిల్ వద్ద ఉన్న తిరుమల డైరీ. కౌడల్పేటలోని పల్లె పాలు విక్రయ కేంద్రం. ప్రజల ఆరోగ్యంతో ఆడుకునే కల్తీ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని . ప్రతి డైరీ నుండి శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపిస్తున్నట్లు రాజగోపాల్ రావు,తెలిపారు : ఈ దాడుల సందర్భంగా అధికారులు పాల నాణ్యతను పరిశీలించి, పరీక్షల నిమిత్తం శాంపిల్స్‌ను సేకరించారు. నిబంధనలు అతిక్రమిస్తే డైరీల లైసెన్సులు రద్దు చేయడమే కాకుండా భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్ రావుతో పాటు ఆదోని డివిజన్ వినియోగదారుల రక్షణ మండలి అధ్యక్షుడు మరియు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు ఈసా భాష కూడా పాల్గొని, వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

నర్సింగ్ కాలేజీలో డైట్ పై వచ్చిన వదంతులపై.. స్పందించిన ప్రిన్సిపల్ ఆర్ పద్మావతి

కర్నూలు హాస్పిటల్ మార్చ్ 2 ప్రభాతవార్త :

కర్నూలు నర్సింగ్ కాలేజీలో జమ్మూ కాశ్మీర్ ముస్లింల ఉపవాస దీక్ష గురించి భోజన సౌకర్యం కల్పించడం లేదని శనివారం కొన్ని వార్తాపత్రికల్లో రావడంతో ఈ విషయం డిఎం అండ్ హెచ్ ఓ డి ఐ ఓ శనివారం నర్సింగ్ కాలేజ్ కు రావడం జరిగింది ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం శాంపిల్ను పరీక్షించడం జరిగింది పరీక్షించిన తర్వాత అంతా బాగానే ఉందని శివ గారు తెలిపారని తెలియజేశారు ఈ ముస్లింలఉపవాస దినముల గురించి అడగడం జరిగింది వారికి కావలసిన వసతులను అందిస్తున్నామని వారికి తెలిపామని ప్రిన్సిపల్ తెలియజేశారు వారి ఉపవాస సమయానికి అన్ని సమకూరుతున్నామని జొమాటో కూడా 9 గంటల వరకు తెప్పించుకోవచ్చని చెప్పాము ఉదయం 3 గంటలకు మాత్రం ఒక మసీదు నుంచి భోజనాలు వస్తున్నాయని వాళ్ళు తెలియజేశారు అంతకుమించి ఇక్కడ ఎటువంటి మతపరమైన ఆంక్షలు లేవని ఏ మతం వారినైనా గౌరవించి వాళ్లకు సంబంధించిన అన్ని విషయాల్లో సహకరిస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ హెచ్వోడీలు పాల్గొన్నారు

శ్రీ దుర్గా భోగేశ్వరంలో ఘనంగా 16 రోజుల పండగ

- రథ మండపంలోకి చేరిన దుర్గా భోగేశ్వరస్వామి రథం

- యధా స్థానంలోకి రథం....

గడివేముల, మార్చి 02, ప్రభాతవార్త;

మండలంలోని శ్రీ దుర్గా భోగేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం రోజున నూతన కళ్యాణ వధూరువలైన శ్రీ దుర్గా సమేత భోగేశ్వరస్వామి వార్ల 16 రోజుల పండగ వేడుకలను సోమవారంనాడు వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్యాంసుందర్‌శర్మ, గిరిధర్‌శర్మలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా మూలవరులైన శ్రీ దుర్గా సమేత భోగేశ్వరస్వామివార్లకు విశేష అభిషేకార్చనలు నిర్వహించారు. శాంతి కళ్యాణం అనంతరం అంకురార్పనలకు షోడోవచారములు నిర్వహించి ఉద్వాసన నిర్వహించారు. విశేష నివేదనం నిర్వహించి అంకురాలను ప్రదర్శనగా తీసుకొచ్చి పుష్కరిణిలలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వమించారు. అనంతరం రథశాల వద్దకు చేరుకుని రథానికి పూజలు నిర్వహించి రథాంగ దేవతలకు ఉద్వాసన పలికారు. దీంతో వధూవరుల దీక్ష విరమణ జరిగినట్లు వేదపండితులు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని రథాన్ని తోస్తూ తిరిగి రథాన్ని మండపంలోకి చేర్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ కంది శ్రీనివాసులు, ఆలయ అర్చకులు శ్యాంసుందర్‌శర్మ, గిరిధరశర్మ, పురోహితుడు వంశీకృష్ణ, ఆలయ సిబ్బంది రమణ, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డికి పబ్లిసిటీ పిచ్చి

: పాస్‌బుక్‌లపైన సర్వేరాళ్ళపై ఆయన పోటోలు

- ఎంఎల్‌ఏ గిత్త జయసూర్య

పగిడ్యాల, మార్చి 2,ప్రభాతవార్త :

గత ప్రభుత్వ హాయాంలో మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి పబ్లిసిటీ పిచ్చి ఎక్కువనీ, పాసుబుక్కల మీద సర్వేరాళ్ళపైన ఎస్సీ సర్టిఫి కెట్లపైన ఎక్కడబడితే అక్కడ ఆయన బొమ్మలువేయించుకోవడంవల్ల ప్రజల సొమ్మును వృధా చేశారనీ నందికొట్కూరు ఎంఎల్‌ఏ గిత్త జయసూర్య ఆరోపించారు. పగిడ్యాల మండలం నెహ్రూనగర్‌లో సోమవారం మీ భూమి మీ హక్కు పట్టాదారు పాసు బుక్‌లను 513 మంది రైతులకు ఎఎల్‌ఏ గిత్త జయసూర్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాలకు తావులేకుండా ప్రభుత్వం పట్టాదారు పాస్ బుక్కుల మీద రాజముద్ర వేసి అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హాయాంలో నందికొట్కూరులో ప్రభుత్వ భూములు కనబడితే చాలు కబ్జాలు చేసేవారన్నారు. నెహ్రూనగర్‌లో 418,179ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందనీఅది ప్రజల కోసమన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయనిధి సిఎం ఆర్ ఎఫ్ ద్వారా నెహ్రూనగర్ గ్రామానికి చెందిన పల్లె శ్రీనివాసులుకు రూ.144562లు మంజూరైన చెక్కును లబ్ధిదారునికి పంపిణీ చేశారు. నెహ్రూనగర్ సచివాలయం -2ను అకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ నిర్వాహణ సరిగా లేకపోవడంతో పాటు హాజరు పట్టి పరిశీలించిన ఎంఎల్‌ఏ సచివాలయ సిబ్బందిపై అగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివరాముడు, ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ. సీనియర్ టిడిపి నాయకులు లోకానందరెడ్డి, రామిరెడ్డి, గంగన్న, జిన్నురామిరెడ్డి, స్వరూప, ప్రాతకోట రమణ, మండల నాయకులు మహేశ్వరరెడ్డి టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దొర్వి చెంచులక్ష్మీనరసింహాస్వామిని దర్శించుకున్న మాజీ ఎంపీ

రుద్రవరం, మార్చి 2, ప్రభాతవార్త.ః

మండల కేంద్రంలో రుద్రవరం సమీపంలోని నల్లమల అటవీతీర ప్రాంతంలో ప్రకృతి అందాల మధ్య వెలసిన శ్రీదొర్వి చెంచు లక్ష్మీనరసింహాస్వామిని సోమవారం నంద్యాల పార్లమెంటు మాజీ సభ్యుడు గంగుల ప్రతాపరెడ్డి దర్శించుకున్నారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారంలో ఉన్నప్పుడు శ్రీదొర్వి చెంచులక్షీనరసింహాస్వామి ఆలయ మీదుగా గండ్లఏరు వాగు వరకు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. దీంతో రవాణా సౌకర్యం మెరుగుపడి భక్తులు ఈదేవాలయాలను దర్శించుకోవడానికి వీలు ఏర్పడిందన్నారు. ఈ రోడ్డును మరింత అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషిచేస్తానన్నారు. బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి అయితే ఈప్రాంతం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఆయన వెంట గంగుల భరత్‌కుమార్‌రెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డు కమిటీ మాజీ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి, పుల్లారెడ్డి, మాజీ సాగునీటి సంఘం అధ్యక్షులు కొల్లం పుల్లయ్య, కొల్లం చిన్న నరసింహులు, మనోహార్, అంకాల్, వైసీపీ సోషల్ మీడియా మండల కన్వీనర్ ఖాదర్ బాష, సుదర్శన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మల్లన్న చెంత.. కన్నడిగుల సంబరాలకు సన్నద్ధం

శ్రీశైలంప్రాజెక్టు,మార్చి02,ప్రభాతవార్త :

శ్రీశైలం మల్లన్న చెంత కన్నడిగుల సంబరాలకు సన్నద్ధం అవుతున్నట్లు శ్రీశైలందేవస్థానం ఈఓ యం.శ్రీనివాసరావు తెలిపారు.సోమవారంనాడు దేవస్థానం కార్యాలయ భవనములోని సమావేశ మందిరంలో జరిగిన సమీక్ష సమావేశంలో అన్ని విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈఓ ఉగాది మహోత్సవాల ఏర్పాట్లపై మాట్లాడారు. ఈక్రమంలోనే ఈ నెల 16 నుండి 20వ తేదివరకు జరుగు ఉగాది మహోత్సవాలకు కర్ణాటక,మహారాష్ట్రల నుండి తరలివచ్చే భక్తులకు అనువైన సౌకర్యాలను ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు.ఉగాది ఏర్పాట్లకు సంబంధించి ఇప్పటికే ఫిబ్రవరి 28వ తేదిన జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయిలో ఆయా శాఖలతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.ఈ నేపధ్యాంలోనే నల్లమల్ల గుండా కాలిబాటన వచ్చే భక్తులకు వెంకటపురం, నాగలూటి, దామేర్లకుంట, పెద్ద చెరువు, మఠంబావి, బీమునికొలను,కైలాసద్వారం, దారివెంట చలువ పందిళ్లు, మంచినీటి సౌకర్యం,దాతలచే అన్నప్రసాద వితరణ,ఉచిత వైద్యశిబిరాలు,భక్తులకు అనువైన మంచి దర్శన ఏర్పాట్లు,తదితర ఏర్పాట్లను చేసేందుకు గాను ఇప్పటికే తమ సిబ్బందికి తగు సూచనలు చేయడం జరిగిందని వివరించారు.ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు జరిగే ఆయా కైంకర్యాలన్ని ఎలాంటి లోపం లెకుండా పరిపూర్ణంగా జరగాలని పూజాదికాలన్ని నిర్దేశించిబడిన సమాయానికంతా ప్రారంబిచడం జరుగుతుందని వివరించారు.క్యూలైన్లలో వేచివున్న భక్తులకు నిరంతరం మంచినీరు,అల్పాహారాన్ని అందజేసే విధంగా సిబ్బంది పనిచేయడం జరుగుతుందని చెప్పారు.మహశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఏర్పాట్లు మించి భక్తులు సేద తీరేందుకు ఉగాది మహోత్సవాలలో కూడా పలు చోట్ల చలువ పందిళ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని వ్యాక్యనించారు.భక్తుల రద్దిని దృష్టిలో ఉంచుకోని అందుకు అనుగుణంగా నీటిసరఫరాకు అవసరమైన చర్యలను ప్రణాళికను రూపొందించి సాక్షిగణపతి, హఠకేశ్వరం, శిఖరేశ్వరం,మరియు కైలాసద్వారంతో పాటు క్షేత్రంలో భక్తులు బసచేసే పలు ప్రదేశాలకు కూడా ట్యాంకర్ల ద్వార మంచినీటి అందించడం జరుగుతుందని అన్నారు. ఉత్సవాలలో భద్రత పరమైన అంశాలపై కర్ణాటక ప్రభుత్వం సకారంతో పోలిస్ బలగాలను ఎక్కువ మంది విధులను నిర్వరి ంచేందుకు అవకాశం కల్పించేందుకు సహకారం కొరడం జరుగుతుందని అన్నారు.అదే విధంగా నంద్యాల జిల్లా యంత్రాంగం,స్థానిక యంత్రాగం సహకారం, సమన్వ యంతో ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని విదాలుగా సహకారం తీసుకోవడం జరుగుతుందని వ్యాక్యనించారు.ఉగాది మహోత్సవాలకు తరలివచ్చే భక్తులందరు శ్రీస్వామిఅమ్మవార్ల కృపకు పాత్రులవుతూ దేవస్థానంకు సహకరించాలని చెప్పారు.